www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 321 శుక్రవారం, ఆగష్టు 01, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే

# తుది నిర్ణయం

**3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే**

**ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు**




**న్యూఢిల్లీ,జూలై31:** తెలంగాణలో పది మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడిం చింది. పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ మిగతాది 2లో...



● 15 నెలల పాటు విచారించిన కమిషన్ ● కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ ● 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

# సమర్పణ

**హైదరాబాద్,జూలై31:** కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను మిగతాది 2లో...



## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

**- కేంద్రంపై రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,జూలై31:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని మిగతా2లో...

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం

# సిద్ధమవుతాం: కెటిఆర్



**హైదరాబాద్,జూలై31:** పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. "తన పాంచ్ న్యాయ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేను అనర్హులుగా పరిగణిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ.. సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి స్పీకర్ పదవిని ఉపయోగించరని నేను ఆశిస్తున్నా. ఈ మూడు నెలల సమయంలో రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో ఉప ఎన్నికల మిగతా2లో...

## ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్

# పదవీకాలం

**జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు**



2లో



## భారత్-రష్యా బంధంపై

# ట్రంప్ విమర్శలు

**/న్యూఢిల్లీ,జూలై31:** భారత్-రష్యా బంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారత్ వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. భారత్-రష్యా మిగతా2లో...

## నలుగురు కొత్త జడ్జిల

# ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**



**హైదరాబాద్,జూలై31:**

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీ ణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దా ల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహి యుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయ మూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమిం చాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోద ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

## సిగాచి ప్రమాదంపై

# హైకోర్టులో పిల్

**- ప్రభుత్వానికి నోటీసులు జారీ**



2లో



2లో

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

2లో

## ఎమ్మెల్యేల అనర్హ పిటిషన్‌పై తీర్పు

● స్వాగతించిన తెలంగాణ బిజెపి

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది.చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంలో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయిం పులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.కాగా, బిఆర్ ఎస్ నుంచి గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకా ష్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరిలు కాం గ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని సుప్రీంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. మొదట, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి, కెవి వివేకానంద తమ పార్టీ తరఫున ఎన్నికై.. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు గ త ఏడాది నవంబర్ 22న తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు సూచించింది.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# భారత్-రష్యా బంధంపై ట్రంప్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

మధ్య సన్నిహిత సంబంధాలు, అధిక వాణిజ్యం ఒప్పందాలపై తీవ్రంగా విమర్శించారు. భారత్-రష్యా లావాదేవీల గురించి తాను పట్టించుకోనని..రష్యాతో భారత్ ఏం చేస్తుందో తనకు అనవసరమని అన్నారు. అమెరికా చాలా ఎక్కువ సుంకాల కారణంగా భారత్ తో తక్కువ వ్యాపారం చేసిందని.. భారత్ సుంకాలు ప్రపంచంలో అత్యధికంగా ఉన్నాయని ట్రంప్ అన్నారు.తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా పోస్ట్ చేస్తూ.. "భారత్ రష్యాతో ఏమి చేస్తుందో నాకు ముఖ్యం కాదు. రెండు దేశాలు కలిసి తమ ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయి. రష్యా-USA కలిసి ఎటువంటి వ్యాపారం చేయవు. దానిని అలాగే ఉంచుదాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం సిద్ధమవుతాం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం మేము మా పని మొదలుపెడతాం" అని కెటిఆర్ పేర్కొన్నారు.కాగా, పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



/హైదరాబాద్,జూలై31: హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసిన ఈసి

న్యూఢిల్లీ, జులై 31:2025 ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. జగదీప్ ధన్కడ్ రాజీనామా కారణంగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసినట్లు ఎన్నికల సంఘం గురువారం తెలిపింది. భారత ఉపరాష్ట్రపతిని రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు, లోక్ సభకు ఎన్నికైన సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నికుంటుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్టోరల్ కాలేజీ జాబితాను ఖరారు చేసినట్లు పోల్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించ నున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

## ● ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్,జూలై31: సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

హైదరాబాద్,జూలై31: ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించ డంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయా నికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంచ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాల్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



# మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

## ● సిట్‌ను ఆదేశించిన ఎసిబి కోర్టు

విజయవాడ,జులై 31: మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

# ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై: జులై 31:తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే మాజీ కోఆర్డినేటర్ ఓ పన్నీరుసెల్వం.. ఎన్డీఏ కూటమితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎన్డీఏ నుంచి వీడిపోతున్నట్లు ప్రకటించారు.

# రష్యాలో మరోసారి భారీ భూకంపం

న్యూఢిల్లీ, జులై 31:రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవిం చింది. కురిల్ ఐలాండ్‌లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. నిన్న కమ్‌చట్కా ద్వీపకల్పంలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అదే ప్రాంతానికి 200 మైళ్ల దూరంలో తాజాగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే, తాజా భూకంపం కారణంగా ఎలాంటి సనామీ హెచ్చరికలూ జారీ కాలేదు.

# ఎమ్మెల్యేల అనర్థ పిటిషన్‌పై తీర్పు

## ● స్వాగతించిన తెలంగాణ బిజెపి



/హైదరాబాద్, జులై 31: పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పును తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు.

# విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు






**రాచకొండ, క్రైమ్ బ్యూరో, జూలై 31, (పీపుల్స్ న్యూస్ ) :** పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందిన టివి హనుమంతరావు అడిషనల్ డీసీపీ,స్పెషల్ బ్రాంచ్, ఎం సుగుణ, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, (అకౌంట్స్), మహమ్మద్ షర్ఫుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీసీఎస్ ఎల్ బి నగర్, డి రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, కంట్రోల్ రూమ్, మహమ్మద్ ఫైజుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీఐ సెల్, వి సాగర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ , ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, మహమ్మద్ షంషీర్ ఖాన్, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ భువనగిరి) లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పని చేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు,

ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ , ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు , సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, డిసిపి ఎస్బి జి నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ను పరిశీలించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు









**రాచకొండ, క్రైమ్ బ్యూరో ,జూలై 31, (పీపుల్స్ న్యూస్ ) :** మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్ నుండి కొత్త చట్టాలకు అనుకూలంగా మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ను తెలంగాణ గవర్నమెంట్ పంపిణీ చేశారు. అందులో భాగంగా రాచకొండ కమిషనర్ కి ఒక మొబైల్ వ్యాన్, అందులో కొన్ని అత్యాధునిక క్లూస్ పరికరాలు పొందుపరిచారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరెడ్మెంట్ నందు పరిశీలించారు. అడిషనల్ డీసీపీ శ్యామ్ సుందర్, ఆడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్, సిసిఆర్బి ఏసిపి రమేష్, ఆర్ఐ సుభాన్ గౌడ్, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ అనిల్, క్రైమ్ సీన్ ఆఫీసర్ నీలిమ, ఎస్ఐ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రాచకొండ సిపి సుధీర్ బాబు







**రాచకొండ, క్రైమ్ బ్యూరో, జూలై 31, (పీపుల్స్ న్యూస్ ) :** ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో బోనాలు జరుగుతున్న సందర్భంగా ఏరియాలలో భారీ బందోబస్ ఏర్పాటు చేయాలని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు. గురువారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని అధికారులను సూచించారు.

# పోలీసు శాఖకు మీరు అందించిన సేవలు మరవలేనివి







## హైదరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, అడ్మిన్ పరిమళ హేనా నూతన్




**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూలై 31, (పీపుల్స్ న్యూస్ ) :** పోలీసు శాఖకు మీరు అందించిన సేవలు మరవలేనివని హైదరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, అడ్మిన్ పరిమళ హేనా నూతన్ కొనియాడారు. గురువారం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందుతున్న 28 మంది పోలీసు అధికారులు 1 ఏ.సి.పి-.వెంకటేశ్వర్ రావు-ఎస్.బి, 4 ఎస్.ఐ.లు, 21 ఏ.ఎస్.ఐ.లు, 2 హెచ్.సి.ల ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తరపున ఆమె ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో పరిమళ హేనా నూతన్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# టీవిఆర్ మోడల్ హై స్కూల్ లో ఘనంగా గ్రీన్ కలర్ డే వేడుకలు




**కుత్బుల్లాపూర్,జూలై 31, (పీపుల్స్ న్యూస్) :** సుభాష్నగర్ డివిజన్ పరిధి అపూరూప కాలనీలో గల టీవిఆర్ మోడల్ హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో ఎల్ కెజీ, యుకేజీ విద్యార్థులకు నిర్వహించిన గ్రీన్ కలర్ డే వేడుకలలో టీ వి అర్" గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆషాడ , శ్రావణ మాసాలలో పచ్చని చెట్లు చిగురించి ప్రకృతి కనులవిందు చేస్తుందని అన్నారు. ప్రకృతి నుండి మనకు లభించే బొప్పాయ సీతాఫల, బత్తాయి వంటి పండ్లు కాయలు తినడం వల్ల జరిగే ఆరోగ్య లాభాలను తరగతి గదిలో నేర్పించడం మా ప్రత్యేకత అన్నారు. కూరగాయలకు అనుకూలమైన వాతావరణం ఆకుపచ్చదనాన్ని నిండుగా వెదజల్లే ప్రకృతి మానవాళికి ప్రాణవాయువును అందించడం , ఇవన్నీ కూడా మానవ జీవితానికి అత్యంత ముఖ్యమైనటువంటివి అని తెలుపుటకు గ్రీన్ కలర్ డే ను నిర్వహించి వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం చిన్నారులకు ఆరోగ్య లాభాలను చేకూర్చే ఆకుకూరలు విటమిన్లు కలిగిన పండ్లు కూరగాయలను ఆరోగ్యాన్ని ఇచ్చేవి గా గుర్తించడం చిన్నారులకు అవగాహన కల్పించడం తద్వారా తల్లిదండ్రులకు తెలియజేయడం మా బాధ్యత అన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు రంగులు వాటి ప్రాముఖ్యత వివిధ రకాల పోషక ఆహారాలను వివరించడం వల్ల చిన్నారులు చైతన్యవంతులుగా అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజు , ప్రీ ప్రైమరీ అధ్యాపక బృందం, ఎల్ కె.జీ, యుకెజీ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సన్నిహితుడు దాడి



**ఉమ్మడి కర్నూలు :** జిల్లాలోని కలిమిగండ్లలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఇటీవల ప్రారంభించారు. ఆలయంలోకి వెళ్లేందుకు మంత్రి అనుచరుడు మదన్ భూపాల్ ప్రయత్నించాడు. అతడి ప్రయత్నాన్ని అక్కడి ఎమ్మెల్యే అడ్డుకున్నారు. పంపాలంటూ మంత్రి అనుచరుడు కానిస్టేబుల్‌ను ఏఆర్ కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సన్నిహితుడు దాడికర్నూలు, జులై 31: విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సన్నిహితుడు మదన్ భూపాల్ రెడ్డి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్లలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ నేపథ్యంలో తనను వెంటనే ఆలయంలోకి పంపాలంటూ మదన్ భూపాల్ రెడ్డి విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌ను కోరాడు.భక్తుల రద్దీ తీవ్రంగా ఉండడంతో.. అతడు అనుమతి నిరాకరించాడు. దీంతో మదన్ భూపాల్ రెడ్డి రెచ్చిపోయాడు. అక్కడే విధుల్లో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ జశ్వంత్‌ను బూతులు తిడుతూ.. దాడి చేశాడు. ఆ వెంటనే ఏఆర్ కానిస్టేబుల్ జశ్వంత్ సైతం మదన్ భూపాల్ రెడ్డిపైదాడి చేశారు. ఇంతలో అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకోవడంతో.. ఈ వివాదం సద్దుమణిగింది.

# నెల్లూరుకు జగన్ నగరంలో హై అలర్ట్



**నెల్లూరు, జులై 31:** జిల్లాలో హైటెన్షన్ వాతవరణం నెలకొంది. (గురువారం) నగరంలో మాజీ సీఎం జగన్ పర్యటన వేళ భారీగా పోలీసులు మోహరించారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనకు సంబంధించి పోలీసులు అంక్షాలు విధించగా.. వాటిని పట్టించుకోకుండా వైసీపీ నాయకులు జనసమీకరణ చేయడంతో భద్రత బలగాలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యనేతలతో పాటు కొందరు నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా నెల్లూరులో హైఅలర్ట్ ప్రకటించిన పోలీసులు.. నగరాన్ని తమ అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల కళ్లుగప్పి నగరంలోకి కొందరు వైసీపీ కార్యకర్తలు ప్రవేశిస్తున్నట్లు సమాచారంతో వారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకు ంటున్నారు. వైసీపీ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జనసమీకరణ చేపట్టొద్దని ఇప్పటికే జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ హెచ్చరించిన, వైసీపీ నేతలు హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగుతూ అలజడి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు పలువురి వైసీపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కేసుల్లో చిక్కుకోవద్దు...నెల్లూరు జైలు లో పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో జగన్ ములాకత్ కానున్నారు. అనంతరం జైలు నుంచి మాజీ ఎమ్మె ల్యే ప్రసన్న నివాసానికి చేరుకుంటారు. మహిళా ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డిపైతీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసు లో నిందితుడుగా ఉన్న ప్రసన్నని పరామర్శించనున్నారు. కాగా.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. యువత చట్టవ్యతి రేకంగా వ్యవహరించి కేసుల్లో చిక్కుకోవద్దని ఎస్పీ సూచించారు.

# శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి నీటి విడుదల



**అమరావతి :** నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల , సుంకేశుల నుంచి శ్రీశైలానికి 2.93 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా స్పిల్‌వే నుంచి 2.16 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరుంది.ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215. 80 టీఎంసీలకు ప్రస్తుతం 203.40 టీఎంసీల నీరు నిలువ ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసి 65,972 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. విద్యుదుత్పత్తి కోసం 10 గేట్లు ఎత్తి 16,600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పులిచింత ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.44 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 2.51 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 45.77 టీఎంసీలకు గాను ప్రస్తుతం 39.83 టీఎంసీల నీరు నిలువ ఉంది.

# నలుగురు దొంగల ముఠా అరెస్టు



**తిరుపతి :** పుత్తూరు పోలీసులు కరుడుగట్టిన నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ వివరాలను తిరుపతిలో ఎస్పీ హర్షవర్ధన రాజు మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం నమక్కల్ జిల్లా సేరిక్కలై గ్రామానికి చెందిన ఎం.మణి అలియాస్ కోవిల్‌మణి, ఎం.సురేష్ స్నేహితులు. వీరు తమిళనాడుతో పాటు పలు ప్రాంతాల్లో ఇంటి దొంగతనాలకు పాల్పడేవారు. అలాగే, తిరుపతి నగరం మంగళం పరిధిలోని తిరుమల నగర్‌కు చెందిన స్నేహితులు కుమార్, మణికంఠ చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. అయితే వీరు గతంలో తమిళనాడులో దొంగతనాలు చేసి వేలూరు జైలులో ఉండగా, తమిళనాడుకు చెందిన ఇద్దరు నిందితులతో పరిచయమైంది. ఆ తర్వాత ఈ నలుగురూ కలిసి కొన్నేళ్ళుగా తమిళనాడుతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నెల్లూరులోని పలు ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో నెల్లూరు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, వేలిముద్రలు పరిశీలించారు. వీరు చంద్రగిరి, పుత్తూరు పోలీసు స్టేషన్ల పరిధిలో ఇళ్ల తాళాలు పగులకొట్టి బంగారు నగలు అపహరించుకుని వెళ్ళారు. ఈనెల 15న ఏర్పేడు పోలీసు స్టేషన్ పరిధిలో ఇంటి ముందు నిలిపిన బైకును దొంగలించి నెల్లూరు వెళ్లారు. అక్కడ నవాబ్‌పేటలో ఇంటి ముందు ఆపి వున్న మరో ద్విచక్ర వాహనాన్ని దొంగలించారు. ఈ రెండు మోటారు సైకిళ్లలో తిరుగుతూ పగటి పూట రెక్కీ నిర్వహించి రాత్రి పూట ఇంటి దొంగతనాలకు పాల్పడేవారు. ఈ కేసుల్లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దొంగల కోసం వేట మొదలు పెట్టారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించడంతో

# గోమాత, జలమాత, భూమాతను కాపాడినవారమవుతాం

### పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్




**కుత్బుల్లాపూర్, జూలై 31, (పీపుల్స్ న్యూస్ ) :** సింగల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించడంతో గోమాత, జలమాత, భూమాతను కాపాడినవారమవుతామని పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం సూరారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారించడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ ను తయారు చేసే రాష్ట్రంలో హైదరాబాదులో విచ్చలవిడిగా నాణ్యతలేని కవర్లు వాడడం తో అట్టి కవర్లు, ఇస్తరాకులు మోరీల్లో డ్రైనేజీల్లో పేరుకపోయి వర్షం వచ్చినప్పుడు హైదరాబాద్ మునిగిపోతుందన్నారు.. పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి క్యాన్సర్ వివిధ రోగాలకు గురి అవుతున్నారని ప్రముఖ డాక్టర్ నాగేశ్వరరావు చెప్పడం కూడా మనం పేపర్లో చదివే ఉన్నామని, ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండి ప్రజలను అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో, మందిరాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోల రవీందర్ ముదిరాజ్ పర్యావరణ సూచించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ తయారీదారులపై కఠిన నిర్ణయాలు తీసుకోని కంపెనీ యజమానులకు జైలు శిక్ష విధించే విధంగా చట్టం తీసుకురావాలన్నారు. అలాగే జనపనారాతో , కాటన్ బట్టలు సబ్సిడిపై డ్వాక్రా సంఘాలకు సరఫరా చేస్తే వివిధ సైజులలో సంచులను తయారు చేసి దుకాణ దారులకు సరఫరా చేస్తారని, దీంతో ఉపాధి కల్పించిన వారమవుతారన్నారు. గ్రామ రైతు లకు ఉపాధి, మోదుగ, అరటి మొక్కలు, పెంచుతారు, దాని వలన పశువుల కు దాన, పంటకు ఎరువు లభిస్తుందన్నారు.

# పార్లమెంట్ ఆవరణలో సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య





నందమూరి బాలయ్య ఇటు సినిమాలు అటు రాజకీయాలతో బిజీగా గడుపుతున్నారు. కొద్ది రోజులుగా అఖండ 2 చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పార్లమెంటు ఆవరణలో సందడి చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను ప్రతి రోజు పార్లమెంటుకు సైకిల్‌పై వస్తానని చెప్పి ఆ సైకిల్‌ని బాలకృష్ణకు చూపించారు. బాలయ్య ఆ సైకిల్‌పై ఎక్కి కాసేపు సందడి చేశారు. అనంతరం ఆయన పార్టీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓంబిర్లాతో సమావేశమయ్యారు.అనంతరం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతులు అందజేసినట్టు తెలుపస్తుంది.. అయితే సైకిల్ ఎక్కి సందడి చేసిన బాలయ్య వీడియో ఇప్పుడు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది.నటసింహం నందమూరి బాలకృష్ణ వరుస హిట్స్‌తో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం అఖండ 2 అనే చిత్రం చేస్తుండగా, ఈ మూవీ హిట్ అయితే ఆయన ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ చేరుతుంది. “అఖండ 2 తాండవం” కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అఖండ చిత్రం భారీ విజయం సాధించడంతో అఖండ 2 కూడా రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ విశ్వసిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత బాలయ్య సాలిడ్ లైనప్ తో సిద్ధంగా ఉండగా ఈ చిత్రాల్లో విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కలయికలో మూడోసారి వర్క్ చేయనున్నారు అనే టాక్ కూడా వినిపిస్తుంది.గతంలో క్రిష్ తో గౌతమి పుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ బయోపిక్ చిత్రాలు చేసిన విషయం తెలిసిందే. వీటి తర్వాత హ్యాట్రిక్ సినిమా కోసం రెడి అవుతున్నారట. మరి ఈ సినిమా కోసం బాలయ్య మరోసారి డ్యూయల్ రోల్ చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్ నడుస్తుంది. ఇప్పటికే క్రిష్.. బాలయ్యని కలిసి కథ వినిపించగా, అది ఎంతగానో నచ్చడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడనుందని అంటున్నారు. బాలయ్య ఇపుడు వరకు ఎన్నో సినిమాలలో డ్యూయల్ రోల్ చేయగా, ఇప్పుడు క్రిష్ సినిమా కోసం మళ్లీ రెండు పాత్రల్లో అలరించనున్నారని తెలిసి ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు

# సింగపూర్‌లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన.



**సింగపూర్, జులై 31:** సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ పర్యటన కొనసాగుతోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆయన అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో మంత్రి నారాయణతోపాటు సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో రోడ్డు రవాణాపై వారితో చర్చించారు. సింగపూర్‌లో ఉపరితల రవాణా మౌలిక వసతుల కల్పనను ల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ పర్యవేక్షిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల ఏర్పాటును ఈ అథారిటీ పర్యవేక్షించనుంది.ఇక సింగపూర్‌లో జేటీసీ పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్‌ను సైతం మంత్రి నారాయణ బృందం సందర్శించింది. ఈ యూనిట్ సింగపూర్‌లోని మొట్టమె ందటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్‌గా పని చేస్తుంది. అంటే.. లైవ్ చికెన్, చికెన్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, డెలివరీ చేస్తున్న విధానాలను ఈ బృందం అధ్యాయనం చేసింది. ఇక చికెన్ వ్యర్థాలతో సైతం ఇతర ఉత్పత్తులను ఈ యూనిట్ తయారు చేస్తుంది. రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే ఈ తరహా యూనిట్లను ఏర్పాటు చేసే దిశా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.బ్రాండ్ ఏపీ ప్రమోషన్ కోసం.. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు రాజధాని అమరావతి నుంచి బయలుదేరి వెళ్లిన విషయం విదితమే. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు ప్రతినిధి బృందం సమావేశమైంది. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సైతం సమావేశం అయింది.ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబుతోపాటు ప్రతినిధి బృందం సోదాహరణంగా వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించింది. ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం సింగపూర్ నుంచి ఏపీకి బయలుదేరి వచ్చారు. ఇంకా మంత్రి నారాయణ ప్రతినిధి బృందం సింగపూర్‌లో పర్యటిస్తుంది.

# మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం



**విజయవాడ, జులై 31:** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది.బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్పబాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు.ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమున్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం



**అమరావతి, జులై 31**: రాష్ట్ర రైతాంగానికి ఇది నిజంగా గుడ్ న్యూస్. ‘అన్నదాత సుఖీభవ’ పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు సీఎం. ఆగస్టు 2వ తేదీన ‘అన్నదాత సుఖీభవ’ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది.అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు ‘అన్నదాత సుఖీభవ’తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో ‘అన్నదాత సుఖీభవ’ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.రాజధానిపై సమీక్ష..రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా శ్రద్ధ పెట్టాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# 2008 మాలేగావ్ బాంబు పేలుడు కేసు ఏడుగురు నిర్దోషులుగా విడుదల



**మహారాష్ట్ర** :2008లో మహారాష్ట్ర మాలేగావ్ పట్టణంలో సంచలనం రేపిన ఘోర బాంబు పేలుడు కేసులో ముంబై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దాదాపు 17 ఏళ్ల విచారణ తరువాత గురువారం (జూలై 31, 2025) ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏడుగురినీ కోర్టు నిర్దోషులుగా ప్రకటించి, విడుదల చేసింది.ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. మాజీ బీజేపీ ఎంపీ ప్రగ్యా సింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పురోహిత్‌తో సహా రమేష్ ఉపాధ్యాయ, అజయ్ రాహిర్కర్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరంతా అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం భారతీయ శిక్షా స్మృతి కింద అభియోగాలను ఎదుర్కొన్నారు.కోర్టు ఏం చెప్పింది?ప్రత్యేక న్యాయమూర్తి ఏకే లాహోటి తీర్పు వెలువరిస్తూ, ప్రాసిక్యూషన్ అనేక కీలక అంశాలను నిరూపించడంలో విఫలమైందని స్పష్టం చేశారు. బాంబు మోటార్‌సైకిల్‌పై ఉంచబడిందని నిర్ధారించే ఆధారాలు లేవని, పేలుడు పరికరం వేరే చోట ఉంచి ఉండవచ్చని కోర్టు పేర్కొంది. ఆర్‌డీఎక్స్‌ను కాశ్మీర్ నుంచి తీసుకొచ్చినట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదు. మోటార్‌సైకిల్‌ను ఎవరు పార్క్ చేశారు, అది అక్కడికి ఎలా వచ్చింది అనే విషయంపై కూడా స్పష్టత లేదు.సాక్షుల వాంగ్మూలాలు కూడా..ప్రాసిక్యూషన ఏదైనా కుట్ర సమావేశాలు జరిగాయని కూడా నిరూపించలేకపోయింది. యూఏపీఏ చట్టం కింద అభియోగాలు విధించడానికి ఇచ్చిన అనుమతి కూడా తప్పుగా ఉందని కోర్టు తెలిపింది. సాక్షుల వాంగ్మూలాలు అస్పష్టంగా, వైరుధ్యంగా ఉన్నాయి. ఏ మతం ఉగ్రవాదాన్ని సమర్థించదని న్యాయమూర్తి తెలిపారు. కల్నల్ పురోహిత్ బాంబును తయారు చేశాడని లేదా సాధ్వీ ప్రగ్యా బైక్ పేలుడులో ఉపయోగించబడిందని నిరూపించే ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది.తీర్పు ప్రాముఖ్యతతగినంత నమ్మదగిన ఆధారాలు లేనందున, నిందితులందరికీ ప్రయోజనం ఇస్తూ కోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థలపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తింది. ఎన్ఐఏ తీవ్రమైన శిక్షను కోరినప్పటికీ, ఆధారాల లోపం వల్ల నిందితులు విడుదలయ్యారు. ఈ తీర్పు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దర్యాప్తు ప్రక్రియలో కచ్చితత్వం, ఆధారాల సేకరణ ఈ కేసు ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేసింది.

# ఇప్పటివరకు 20 పరువు హత్యలు



**చెన్నై:** డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతల కారణంగా ఇప్పటివరకు 20 పరువు హత్యలు జరిగాయని, ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆరోపించారు. శివగంగ జిల్లాలో రెండో విడత ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఈపీఎస్ బుధవారం ఉదయం శివగంగ జిల్లా మడపురం ఆలయ వాచ్‌మన్‌గా పనిచేస్తూ లాక్‌పడెత్‌కు గురైన అజిత్‌కుమార్ నివాసానికి వెళ్లారు.అక్కడ అజిత్‌కుమార్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం అజిత్‌కుమార్ తల్లి, సోదరుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ, ఏ నేరం చేయని అజిత్‌కుమార్‌ను అన్యాయంగా లాక్‌పడెత్ చేసిన పోలీసుల వైఖరిని ఖండిస్తూ అన్నాడీఎంకే తరుపున రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ధర్నాలు నిర్వహించినట్లు తెలిపారు. 2021లో డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రక్షణ కరువైందని, శాంతిభద్రలను కాపాడటంలో పోలీసుశాఖ విఫలమైందన్నారు.అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పాటయ్యాక అజిత్‌కుమార్ సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన ఈపీఎస్ ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆ తర్వాత కీళడి ప్రాంతంలోవున్న పరిశోధన కేంద్రాన్ని మాజీమంత్రులు సెల్లూరు రాజు, డాక్టర్ సి.విజయ్‌భాస్కర్, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ 2014వ సంవత్సరం ముఖ్యమంత్రిగా వ్యవహరించిన జయలలిత కీళడి తవ్వకాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.2015 నుంచి 2015 వరకు పరిశోధకులు అమర్‌నాథ్ రామకృష్ణన్ మూడు విడతల పరిశోధన చేశారని, ఆ తర్వాత కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి పొంది, 2018లో రాష్ట్ర పురావస్తుశాఖ నేతృత్వంలో 2019 వరకు నిర్వహించిన తవ్వకాల్లో అరుదైన పురాతన కళాకండాలు లభ్యమయ్యాయని, వాటిని అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న పరిశోధనశాలకు పంపించామని వివరించారు. అమెరికాలోని చికాగోలో నిర్వహించిన ప్రపంచ తమిళ మహానాడులో 'కీళడి ఎంతాయ్ మడి' అనే పేరిట ఏర్పాటు చేసి మొట్టమొదటి సారిగా ప్రదర్శన ఏర్పాటు చేసి కీళడి ఘనతను ప్రపంచస్థాయికి తీసుకెళ్లామన్నా రు.2020వ సంవత్సరం నగరంలో జరిగిన 43 పుస్తక ప్రదర్శనలో కీళడి తవ్వకాల విశిష్టతను రాష్ట్రప్రజలు తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ప్రత్యేకస్టాళ్లు ఏర్పాటు చేశా మని, రాష్ట్రంలో నిర్వహించిన 39 పురావస్తు పరిశోధనల్లో 33 అన్నాడీఎంకే ప్రభుత్వంలో నిర్వహించినవని తెలిపారు. ప్రస్తుతం కీళడి పేరుతో కొంతమంది రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వాస్తవాలను మరుగుపరిచిన సీఎం స్టాలిన్ ప్రభుత్వం కీళడి పరిశోధనలు తమవల్లేనని ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చారిత్రాత్మకమైన కీళడి పరిశోధనలకు మరింత ఘనత చేకూర్చేలా ఆ నివేదికకు కేంద్రప్రభుత్వం అంగీకరించాలని విజ్ఞప్తి చేసిన ఈపీఎస్ ఈ నాలుగేళ్ళ డీఎంకే పాలనలో అన్నిశాఖల్లో అభివృద్ధి కుంటుపడిందని వ్యాఖ్యానించారు.

# అవును, ట్రంప్ చెప్పింది నిజమే

## భారత్‌ది ఒక డెడ్ ఎకానమీ: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జులై 31:** ఇండియన్ ఎకానమీ గురించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల గాంధీ పూర్తిగా సమర్థించారు. ట్రంప్ చెప్పినట్టు ఇండియన్ ఎకానమీ.. డెడ్ ఎకానమీనే అని రాహుల్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ చెప్పింది నిజమేనని.. ప్రధాని మోదీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థను చంపేశారని సంచలన కామెంట్స్ చేశారు. మోదీ నే దేశ ఎకానమీని చంపే శారన్నారు. పార్లమెంట్ ఆవరణలో ట్రంప్ చేసిన కామెంట్స్ పై రాహుల్ రియాక్ట్ అయ్యారు.అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమే.. ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునని రాహుల్ గాంధీ అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని చెప్పారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు.కాగా, ఇండియా మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్నటి నుంచి వరుసగా వ్యాఖ్యలు చేస్తున్నారు. భారత్ పై 25 శాతం సుంకంతోపాటు జరిమానా కూడా విధిస్తామని ప్రకటన చేసిన ట్రంప్.. ఆ తర్వాత ఇండియాది డెడ్ ఎకానమి అంటూ వ్యాఖ్యానించారు. ఇండియా.. రష్యాతో స్నేహం కోరుకుంటోందని..మిత్ర దేశం అంటూనే భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. మన దేశంపై ఇప్పటికే 25 శాతం సుంకాలతోపాటు జరిమానాలు కూడా విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్, రష్యాపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా నాకు సంబంధం లేదు. వారు (భారత్, రష్యాని ఉద్దేశిస్తూ) వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నారు. మేము న్యూ ఢిల్లీలో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాము. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులో పేర్కొన్నారు. మాస్కోతో యూఎస్ ఎలాంటి వ్యాపారం చేయట్లేదని కూడా ట్రంప్ ఈ సందర్భంగా స్పష్టంచేశారు.కానీ రష్యా లాగే ఇండియన్ ఎకానమీ కూడా డెడ్ ఎకానమీ అని ట్రంప్ అన్నారు. ఈ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలను మరింత కిందికి తీసుకెళతాయని, అయితే దానిని తాను అస్సలు పట్టించుకోనంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు...

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచి జనాదరణ ఆక్యుపెన్సీ రేషియో ఎంతంటే



**ఢిల్లీ** :భారతీయులకు అత్యాధునిక, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం అందించేందుకు ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచి జనాదరణ దక్కుతోంది. ప్రస్తుతం అన్ని రూట్‌లల్లో ఈ రైళ్ల ఆక్యుపెన్సీ రేషియో 100 శాతానికి పైగానే ఉంటోంది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో బుధవారం వెల్లడించారు. రైళ్లల్లో ఉన్న మొత్తం సీట్లకు గాను సగటున ఎందరు ప్రయాణికులు జర్నీ చేశారనే దాన్ని ఆక్యుపెన్సీ రేషియోగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే.కేంద్ర మంత్రి ప్రకటన ప్రకారం, 2024-25 సంవత్సరానికి గాను వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో స్థూల ఆక్యుపెన్సీ రేషియో 102.01 శాతంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకూ ఆక్యుపెన్సీ రేషియో 105.03 శాతానికి చేరుకుంది.సెమీ హైస్పీడ్ వేగంతో ప్రయాణించే వందే భారత్ రైళ్ల కోచ్‌లను ప్రస్తుతం చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 144 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వివిధ రూట్‌లల్లో నడుస్తున్నాయి. మహారాష్ట్రలో 22 రైళ్లు, మధ్యప్రదేశ్‌లో 8 వందే భారత్ రైళ్లు సేవలందిస్తున్నాయి. ప్రయాణికులకు భద్రమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం అందించేందుకు రైల్వే శాఖ ఈ రైళ్లల్లో పలు అధునాత ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. రైలు ప్రమాదాలకు తావు లేకుండా కవచ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. గంటకు గరిష్ఠంగా 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా వీటిని డిజైన్ చేశారు. యూవీ-సీ డిస్‌ఇన్‌ఫెక్షన్ వ్యవస్థ, ఏసీ, కుదుపులు లేని ప్రయాణం కోసం సెమీ పర్మనెంట్ కప్లర్స్, సెంట్రల్లీ కంట్రోల్డ్ ఆటోమేటెడ్ డోర్స్ వంటివి ఫీచర్లు ఈ రైళ్లల్లో ఉన్నాయి. ఈ రైళ్లల్లోని కోచ్‌లల్లో సీసీటీవీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ అలార్మ్ బటన్, టాక్ బ్యాక్ యూనిట్స్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎయిరోసోల్ ఆధారిత ఫైర్ డిటెక్షన్ అండ్ సప్రెషన్ సిస్టమ్, దివ్యాంగుల కోసం ప్రత్యేక లావెటరీల వంటివి కూడా ఏర్పాటు చేశారు.ప్రస్తుతం వందే భారత్ రైళ్లల్లో కోచ్‌ల సంఖ్య 8, 16, లేదా 20గా ఉంది. చైర్ కార్ కోచ్‌లో ఒక రకమైన సీటింగ్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌లో మరో వర్షన్ సీటింగ్‌ను ఏర్పాటు చేశారు. అయితే, కొన్ని రూట్‌లల్లో కోచ్‌ల సంఖ్యను పెంచాలని కూడా ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా హెూంగార్డ్స్ డీజీకి అదనపు బాధ్యతలు



**ఢిల్లీ** :పోలీస్ కమిషనర్ గా హెూంగార్డ్స్ డీజీ ఏజీఎంయూటీ క్యాడర్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఎస్బీకే సింగ్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సంజయ్ అరోరా పదవీకాలం జూలై 31 తో ముగిసింది.దాంతో ఆయన స్థానంలో కొత్త పోలీస్ కమిషనర్‌గా సింగ్‌ను నియమించారు. అవుట్ గోయింగ్ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా నుంచి ఎస్‌బీకే సింగ్ బాధ్యతలు స్వీకరించారు. సంజయ్ అరోరా తర్వాత ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా ఎవరిని నియమించాలనే విషయంలో తీవ్ర తర్జనభర్జనలు జరిగాయి. వేరే రాష్ట్ర క్యాడర్‌కు చెందిన వ్యక్తిని నియమించాలా లేదంటే ఢిల్లీ-యూటీ క్యాడర్‌కు చెందిన వ్యక్తిని నియమించాలా..? అనే విషయంలో తీవ్ర మంతనాలు జరిపారు.చివరకు 'అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరాం, యూనియన్ టెరిటరీస్‌క్యాడర్‌కు చెందిన ఎస్బీకే సింగ్‌ను ఢిల్లీ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా నియమించారు.


# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్ద



**ఢిల్లీ, జులై 31:** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ విచారణలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అవినీతి కేసులో సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ (గురువారం) ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందిఅగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టు ఉందని వ్యాఖ్యానించింది.

# అన్ని చర్యలు తీసుకుంటాం

## ట్రంప్ టారిఫ్‌పై మంత్రి పీయూష్ గోయల్ ప్రకటన



**న్యూఢిల్లీ:** ట్రంప్ ప్రకటించిన 25 శాతం సుంకంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. టారిఫ్‌ల వల్ల కలిగే పరిణామాలపై స్టడీ చేస్తున్నట్లు చెప్పారు. అన్ని చర్యలు తీసుకుంటాం.. ట్రంప్ టారిఫ్‌పై మంత్రి పీయూష్ గోయల్ ప్రకటన జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్అన్నారు. భారతీయ ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేసిన నేపథ్యంలో.. ఇవాళ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభలో ఆ అంశంపై మాట్లాడారు. సుమోటో స్టేట్మెంట్ ఇచ్చిన ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల వల్ల కలిగే పరిణామాలను స్టడీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్త పన్ను విధానం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే. భారత్‌ది డెడ్ ఎకానమీ అని ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు ఆయన చెప్పారు.

# ఉగ్రవాదం ఎన్నడూ కాషాయం కాలేదు, కాదు, కాబోదు : దేవేంద్ర ఫడ్నవీస్



**న్యూఢిల్లీ,:** ఉగ్రవాదం గతంలో ఎన్నడూ కాషాయంరంగు పులుముకోలేదని, పులుముకోదని, భవిష్యత్తులో కూడా పులుముకోబోదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. మాలేగావ్ ) బ్లాస్ట్ కేసు లో ఏడుగురు నిందితులను ఇవాళ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంపై ఆయన స్పందించారు.మాలేగావ్ బ్లాస్ట్ కేసులో బీజేపీ మాజీ ఎంపీ ప్రగ్యా సింగ్ ఠాకూర్ సహా ఏడుగురు నిందితులను ఎన్ఐఏ స్పెషల్ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆ పేలుడు ఘటనతో వారికి సంబంధం ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు వ్యాఖ్యానించింది. కాగా 2008 సెప్టెంబర్ 29న ముంబైకి 200 కిలోమీటర్ల దూరంలోని మాలేగావ్‌లోని మసీదు దగ్గర టూవీలర్‌కు అమర్చిన బాంబు పేలి ఆరుగురు మృతిచెందారు. మరో 101 మంది . దాదాపు 17 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో తీర్పు వెలువడింది.

శుక్రవారం, ఆగస్టు 01, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ



పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రద్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభివనందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు– కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసు కుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అను బంధ రంగాలపై కూడా పడుతున్నట్లు– పలు అధ్యయనాలు చెబు తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపె నీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మాను కోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగు తున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు– వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

- పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి
- పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య



**వాషింగ్టన్,జూలై31:** భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు– భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# పుస్తకం లాంటిదే మన జీవితం ! (ఆధ్యాత్మిక చింతన)




**తిరుమల,జూలై31:** కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

- ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ

**న్యూఢిల్లీ,జూలై31:** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు– ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల




చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు– సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు– నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు– ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు– సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి : ఎంపీడీవో



**కుభీర్ :** ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఎంపీడీవో సాగర్ రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం ధార్ కుభీర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మనం కష్టపడి సంపాదించిన వాటికి విలువ, గుర్తింపు ఆర్థిక అక్షరాస్యతతోనే సాధ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రణాళికలను అది కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలు , మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలను వివరించారు. యువత, మహిళలు, రైతులు తక్కువ వడ్డీతో అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బ్యాంకుల ద్వారా లభించే జన సురక్ష, పీఎం విశ్వకర్మ యోజన, ముద్ర, పీఎంఈజీపీ , పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవన విధానంలో పొదుపు అనేది ఎంతో ముఖ్యమైందని పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరాజ్, ఎంపీవో మోహన్ సింగ్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి: కేటీఆర్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పు అని అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు.కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే తాను చెప్పిన నీతులకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు కేటీఆర్. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్) ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై (గురువారం) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఏళ్ల తరబడి పిటిషన్లను పెండింగ్‌లో పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. తాజా తీర్పుతో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# ఇలా అయితే ఎలా బతికేది ఎక్కువ సంపాదన అద్దెకే

- ఐటీ కారిడార్ పరిసర కాలనీల్లో పేదలపై అద్దెల భారం
- సింగిల్ బెడ్‌రూం ఇల్లు కావాలన్నా రూ.10వేల పైమాటే
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలుద



**హైదరాబాద్:** ఎక్కడెక్కడి నుంచో నగరానికి వలస వచ్చి హైటెక్ సిటీలోని ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ వంటి పనులు చేసుకుంటూ వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. రహేజా మైండ్‌స్పేస్ పార్క్, ఫీనిక్స్ సెజ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి వేవ్‌రాక్ ఇలా ఐటీ కారిడార్ అన్ని ప్రాంతాల్లోనూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెద్ద ఎత్తున ఉన్నాయి.ఐటీ నిపుణులతో పాటు చిన్నచిన్న ఉద్యోగాలకు కూడా ఈ ఐటీ కారిడార్ నెలవు కావడంతో పరిసర ప్రాంతాలలో ఇళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. వృత్తి నైపుణ్యం(స్కిల్డ్ జాబ్స్) కలవారికి జీతాలు ఎక్కువ కాబట్టి ఇంటి అద్దెలు పెద్ద సమస్య కాదు. కానీ చిరుద్యోగులకు మాత్రం ఒక్క గది అద్దెకు తీసుకోవాలన్నా రూ.4 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. సింగిల్ బెడ్‌రూం పోర్షన్ అద్దెకు తీసుకుంటే హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో రూ.10 వేల నుంచి 14 వేల వరకు అద్దె చెల్లించాల్సి వస్తుంది.అవసరమే అవకాశంగా..మినీ టోక్యో నగరాన్ని తలపిస్తున్న పర్వత్ నగర్, తులసీ నగర్, జనప్రియ నగర్, వివేకానంద నగర్, అల్లాపూర్‌లోని పలు కాలనీలలో చిన్న చిన్న ప్లాట్లలోనే బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. అగ్గిపెట్టెల్లాంటి గదులు నిర్మించి భారీ స్థాయిలో అద్దెలు వసూలు చేస్తున్నారు. జనాభా ఎక్కువ కావడంతో డ్రైనేజీ సమస్యలు, నీటి కొరత కాస్త ఎక్కువగానే ఉంటాయి. అయినా కార్యాలయాలకు దగ్గరగా ఉండొచ్చని భావించే వారి అవసరాలను ఇళ్ల యజమానులు క్యాష్ చేసుకుంటున్నారు.సర్కారు డబుల్ బెడ్రూం ఇళ్లంటూ ఏర్పాట్లు చేసినా అవి అందరి అవసరాలు తీర్చే స్థాయిలో లేకపోవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. దిగ్గజ కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్లుగానే ఉపాధి కోసం ఇక్కడికి వచ్చే వారికి ఆవాస ప్రణాళిక ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం కనీసం సింగల్ రూం క్వార్టర్స్ ఏర్పాటు చేసి సబ్సిడీ అద్దెలతో చిరుద్యోగులకు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అంటున్నారు.క్వార్టర్స్ ఏర్పాటు చేయాలిఓ ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాను. వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన వాళ్లం. కుటుంబం కాస్త పెద్దది కావడంతో మాకు డబుల్ బెడ్‌రూం ఇల్లు అవసరం. కానీ సింగిల్ బెడ్‌రూం ఇంటికే సగం జీతం చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఒక ప్రణాళిక రచించి క్వార్టర్స్ ఏర్పాటు చేస్తే మాలాంటి ఎంతో మంది చిరుద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది.– వీరన్న, సెక్యూరిటీ గార్డు, హైటెక్ సిటీరాయితీలతో అద్దె ఇళ్లు ఇవ్వాలిఇక్కడ అద్దెలు చాలా ఎక్కువ. సొంత ఊరిలో ఇల్లు ఉన్నా పిల్లల చదువుల కోసం ఇక్కడ ఉండాల్సి వస్తోంది. ఇంతింత అద్దెలు కడుతూ జీవనం సాగించాలంటే భారంగా ఉంది. ప్రభుత్వం పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్టే చిరుద్యోగులకు రాయితీలతో అద్దె ఇళ్లు సమకూర్చితే బాగుంటుంది.

# జోగినాథ్ సేవలు చిరస్మరణీయం మంత్రి దామోదర



**జోగిపేట, జులై31:** మాజీ సర్పంచ్‌డాకూరి జోగినాథ్‌గ్రామ సర్పంచిగా చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జోగిపేట గ్రామ మాజీ సర్పంచ్ డాకూరి జోగినాథ్ వర్ధంతి వేడుకలను గురువారం జోగిపేట మున్సిపల్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జోగినాథ్ చిత్రపటానికి మంత్రి దామోదర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి పాటుపడిన నాయకుడు జోగినాథ్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్, రాజా నర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష దామోదర, మున్సిపాల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ జోగినాథ్ కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, మాజీ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, పిట్ల లక్ష్మణ్, హరికృష్ణ గౌడ్, నాగరాజు నాని, పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాయకులు మధు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం కాంగ్రెస్ సర్కార్‌పై ఆర్ఎస్పీ ఫైర్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కార్పొరేట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బహుజనులకు తీరని అన్యాయం చేస్తుందంటూ ఆర్ఎస్పీ మండిపడ్డారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం పెట్టి ప్రతి నియోజకవర్గం నుండి ఎస్సీలను వ్యాపారరంగంలోకి అడుగుపెట్టేలా చేసి, ఎవరి కాళ్ల మీద వాళ్లు ఆత్మగౌరవంతో నిలబడేలా చేసింది. అంతేకాదు, ఎస్సీలు పారిశ్రామిక రంగంలో రాణించాలని, కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ లో 40 శాతం మినహాయింపును ఇచ్చి ప్రోత్సహిస్తే.. తాజాగా గురుకులాల టెండర్లలో కూడా ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వలే. రేవంత్ రెడ్డి – కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మినహాయింపు లేకుండా చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాంట్రాక్టర్లుగా పనికిరారని పరోక్షంగా చెబుతూ వివక్ష చూపుతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు.చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మల్లికార్జున్ ఖర్గేను తీసుకొచ్చి, దళిత బంధు పథకం కింద ఎస్సీలకు 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఒక్కరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్టుల్లో 18 శాతం రిజర్వేషన్లు ఇస్తామని 18 నెలల కాలంలో ఒక్క కాంట్రాక్ట్ కూడా ఎస్సీ, ఎస్టీ లకు ఇవ్వలేదు. అందుకే రేవంత్ రెడ్డి సర్కార్, కాంగ్రెస్ పార్టీ దళితులకు వ్యతిరేకమైనవి. ఖర్గే గారు మీ మోసాన్ని మా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. ఇంకా సిగ్గు లేకుండా పాదయాత్రలు చేస్తరంట! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# తిరుమలలో సోషల్ మీడియా రీల్స్ చిత్రీకరణకు పాల్పడితే కేసులు : టీటీడీ హెచ్చరిక



**తిరుమల :** పవిత్రమైన తిరుమలలో అసభ్యకర వీడియోలు, వెకిలి చేష్టలతో రీల్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది . తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం, పవిత్రతను కాపాడడంలో సహకరించాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది . ఇటీవల కొందరు తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట , మాడ వీధుల్లో వెకిలి చేష్టలు, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారని ఆరోపించింది.పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర ,అసభ్యకర చర్యలను సహించబోమని సంబంధిత అధికారులు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని వెల్లడించారు. తిరుమలలో కేవలం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకే పరిమితం కావాలని, శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. తిరుమల పవిత్రతను భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

# సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక కీలక భేటీకి రంగం సిద్ధం



**హైదరాబాద్, జులై 31:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. ఈ నేపథ్యంలో ఈ నివేదికపై శుక్రవారం హైదరాబాద్‌లో కీలక సమావేశం జరగనుందని తెలుస్తోంది. శుక్రవారం సచివాలయంలో ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బుజ్జా అందజేయనున్నారు. అనంతరం ఈ నివేదికపై వీరు చర్చించనున్నట్లు సమాచారం. వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించింది. అయితే 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని కొన్ని పిల్లర్లు కుంగాయి. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని.. అందుకే ఈ విధంగా జరిగిందంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించాయి.ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం ఈ వ్యవహారంపై ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. 2024, మార్చిలో ఈ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దాదాపు 15 నెలల పాటు అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ వరకు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని సైతం ఈ కమిషన్ విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను సైతం ఈ కమిషన్ విచారించింది. గురువారం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. ఈ నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు.అనంతరం ఆయన.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సచివాలయంలో శుక్రవారం జరిగే కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశముందని తెలిస్తుంది. అనంతరం ఆయన.. కోల్‌కతా బయలుదేరి వెళ్తారనే ప్రచారం సాగుతోంది.

# చేపలు వేటకు వెళ్లి కట్టలేరులో ముగ్గురు గల్లంతు



**ఎర్రుపాలెం, జూలై 31 :** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి కట్టలేరు నదిలో గల్లంతైన సంఘటన గురువారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. బంజర కు చెందిన 9 మంది వ్యక్తులు మీనవోలు బ్రిడ్జి సమీపంలోని కట్టలేరులో చేపలు పట్టేందుకు మధ్యాహ్నం 3 గంటల సమయంలో నదిలోకి దిగగా అందులో ముగ్గురు వ్యక్తులు బాదావత్ రాజు (55), భూక్యా కోటి (46), భూక్యా సాయి (25) కట్టలేరు లోతు తెలియకపోవడంతో పాటుగా ఈత రాక నీటి ప్రవాహంలో గల్లంతయ్యారు.తోటి వ్యక్తులు వీరిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలమవడంతో స్థానిక అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ రెహ్మాన్, తాసీల్దారా ఎం. ఉషా శారద, సీఐ మధు, ఎస్ఐ రమేశ్ లు ఫైర్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలను చేపట్టారు.

# రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : మడిపల్లి గోపాల్‌రావు



**బోనకల్లు, జూలై 31 :** రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు ఉన్న చట్టబద్ధత ఏమిటని, వారు లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, భవిష్యత్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారితో బోనకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్ మీదుగా తాసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. తాసీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%% గ్రామ సభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్‌లో ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులా, ఇతర పార్టీలలో ఉంటే వారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్‌కు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు, వితంతువులకి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు రాజకీయాల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పెద్ద పెద్ద ఇల్లు ఉన్నవారికి, పొలాలు, ట్రాక్టర్లు, కార్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మద్దెల రమాదేవి స్పందిస్తూ.. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. మంజూరైన వారిలో అర్హత లేకపోతే విచారణ చేసి తొలగిస్తామన్నారు. తాసీల్దార్ హామీతో ధర్నాను ముగించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి సురేశ్, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు పాపినేని రామ నరసయ్య, సీనియర్ నాయకుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తుళ్లూరు రమేశ్, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుద్దూరి ఉమ, నల్లమోతు వాణి, నోముల వెంకట నరసమ్మ, పసుపులేటి నరేశ్, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, దొండపాడు సత్యనారాయణ, బండి శ్రీనివాసరావు, గుమ్మ ముత్తారావు, గుగులోతు నరేశ్, కోట నాగరాజు, మద్రి తిరుపతిరావు, కొమ్ము కమలమ్మ, యేసుపోగు బాబు, వివిధ గ్రామాల నుంచి ప్రధానంగా తూటికుంట్ల గ్రామం నుంచి పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మడం వల్ల తలనొప్పి వస్తుందా ఈ ఇంటి నివారణలు ట్రై చేయండి



వర్షాకాలంలో వాతావరణం మారుతూ ఉంటుంది. కొన్నిసార్లు తేలికపాటి చలి, కొన్నిసార్లు భారీ వర్షం.. ఇవన్నీ కలిసి శరీర రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. తేమ వాతావరణం బ్యాక్టీరియా, వైరస్లు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉంటుంది. దీని కారణంగా జలుబు, తుమ్ముల సమస్య సాధారణం అవుతుంది. అయితే, వర్షాకాలంలో కొన్నిసార్లు తరచూ తుమ్మడం వల్ల తలనొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే, దీని నుండి ఉపశమనం పొందడం కోసం చాలా మంది మందులు తీసుకుంటారు. కానీ అందుకు బదులుగా, ఈ ఇంటి నివారణలు ట్రై చేయాలని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఆ ఇంటి నివారణలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..ఉసిరిలో విటమిన్ సి నిల్వ ఉండటమే కాకుండా యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇది సహజంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా తుమ్ముల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీరు దీన్ని పచ్చిగా తినవచ్చు లేదా రసం చేసుకుని తాగవచ్చు.

నల్ల ఏలకులు నమలండినల్ల ఏలకులు తుమ్ములకు ప్రభావవంతమైన నివారణగా ఉంటాయి. ఇందులో ముక్కు, గొంతులో చికాకును తగ్గించే శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఏలకులు నమలడం వల్ల ఉపశమనం లభిస్తుంది.అల్లం టీ తాగండిజలుబు, తుమ్ములు వంటి సమస్యలలో అల్లం వినియోగం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అల్లం టీ తాగడం వల్ల గొంతుకు ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. అల్లంలో ఉండే యాంటీ-వైరల్ అంశాలు ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి సహాయపడతాయి.సోంపు, అల్లం మిశ్రమంవేయించిన సోంపును అల్లంతో కలిపి తినడం వల్ల తుమ్ము నుండి ఉపశమనం లభిస్తుంది. సోంపులో జలుబు, దగ్గును నయం చేసే, రోగనిరోధక శక్తిని బలోపేతం చేసే అంశాలు ఉంటాయి.

# యుఎస్ కార్డియాలజీ కొత్త ఆవిష్కరణ.. గుండె వయస్సు తెలుసుకునే సరికొత్త టూల్



మనం సాధారణంగా మన వయసును క్యాలెండర్ ప్రకారం మాత్రమే తెలుసుకుంటాం. కానీ, మీ గుండె వయసు మాత్రం వేరుగా ఉండవచ్చు. అమెరికాలోని ప్రముఖ కార్డియాలజీ నిపుణులు ఒక కొత్త ఆన్‌లైన్ సాధనాన్ని తయారుచేశారు. ఇది మీ రక్తపోటు, కొలెస్ట్రాల్, డయాబెటిస్, ధూమపానం వంటి ఆరోగ్య అంశాలను పరిశీలించి మీ 'గుండె వయస్సు'ను అంచనా వేస్తుంది.గుండె వయస్సు అనేది ఒక వ్యక్తి గుండె ఎంత ఆరోగ్యంగా ఉందో సూచిస్తుంది. ఇది వారి వయస్సు కంటే పెద్దదిగా ఉంటే, వారి గుండెకు ఎక్కువ ఒత్తిడి ఉందని, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని అర్థం. ఉదాహరణకు, మీరు 50 సంవత్సరాలు ఉన్నా మీ గుండె 60 సంవత్సరాల వయసులో ఉండొచ్చు లేదా తక్కువ వయసులో ఉండొచ్చు. ఇది మీ జీవనశైలి, ఆరోగ్య అలవాట్ల మీద ఆధారపడి ఉంటుంది.అధ్యయనంలో ఏమి కనుగొన్నారు?ఈ కొత్త సాధనాన్ని అమెరికలోని 14,000 మందిపై పరీక్షించినప్పుడు, చాలా మంది గుండె వయస్సు వారి వాస్తవ వయసుకన్నా 4 నుంచి 7 సంవత్సరాలు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. అంటే వారి గుండె ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు అర్థం. నల్లజాతి పురుషుల గుండె వయస్సు సగటున వారి వయసుకంటే 8.5 సంవత్సరాలు ఎక్కువగా ఉంది. హిస్పానిక్ పురుషుల గుండె వయస్సు సగటున 7.9 సంవత్సరాలు ఎక్కువగా ఉంది. తక్కువ విద్య ఉన్నవారి గుండె వయస్సు మరింత ఎక్కువగా ఉండటం గుర్తించారు.మీరు గుండె వయస్సు ఎలా తెలుసుకోవాలి? కార్డియాలజిస్టులు తయారు చేసిన ఉచిత ఆన్‌లైన్ సాధనంలో మీరు మీ ఆరోగ్య సమాచారాలు (రక్తపోటు, కొలెస్ట్రాల్, డయాబెటిస్, ధూమపానం వంటి వివరాలు) ఇచ్చి, మీ గుండె వయస్సును అంచనా వేయవచ్చు. ఈ సాధనం 30 నుంచి 79 ఏళ్ల మధ్య వయస్సు గల పెద్దలకు ఉపయోగపడుతుంది. ఇది కేవలం సలహా కోసం మాత్రమే ఉపయోగించాలి. ఈ సాధనంలో ఇతర ఆరోగ్య పరిస్థితులు లేదా మహిళల ప్రత్యేక పరిస్థితులు పరిగణలోకి తీసుకోలేదు. అందువల్ల పూర్తిగా డాక్టరు పర్యవేక్షణ అవసరం.


# వ్యాక్స్ చేసిన ఆపిల్ తింటున్నారేమో చెక్ చేసుకోండిలా



రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదని నానుడి. ప్రస్తుత పరిస్థితులు ఈ అర్థాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. మార్కెట్లో వివిధ రకాల నోరూరించే ఆపిల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ.. చాలా వరకూ నకిలీవే అంటే నమ్మలేరు. ఆపిల్ ను మెరిసేలా చేయడానికి చాలా మంది దుకాణదారులు దానిపై మైనం పూస్తారు. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. అందుకే ఆపిల్ కొనడానికి ముందు అది నకిలీదా కాదా అని తెలుసుకోవడం ముఖ్యం.వ్యాక్స్ చేసిన ఆపిల్ ఆరోగ్యానికి ప్రమాదకరం

మైనంతో కూడిన ఆపిల్స్ తినడం వల్ల అనేక రకాల హాని జరిగే ప్రమాదం ఉంది. చాలా సార్లు ప్రమాదకరమైన రసాయనాలు కలిగిన మైనాన్ని ఆపిల్స్ పై ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. దీని వినియోగం కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తుంది.మార్కెట్ నుండి ఆపిల్ కొనుగోలు చేసిన తర్వాత వాటిని గోరువెచ్చని నీటితో శుభ్రం చేయండి. వేడి చేసిన నీటిలో ఆపిల్స్ వేసి కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. ఆపిల్ ఉపరితలంపై ఏదైనా జిడ్డు లేదా మైనపు లాంటి పొర రావడం ప్రారంభిస్తే అది వ్యాక్స్ చేసినదని అర్థం చేసుకోండి.కత్తితో స్క్రాప్ చేయండిమార్కెట్ నుంచి ఆపిల్ కొన్న తర్వాత దానిని కత్తితో తేలికగా గీకడం ద్వారా దాన్ని తనిఖీ చేయవచ్చు. దాని నుండి ఏదైనా తెల్లటి పొర రాలిపోతే అది మైనపుతో పూత పూసినదని అర్థం.మెరిసే ఆపిల్స్ కొనకండిఆపిల్ కొనేటపుడు ఎల్లప్పుడూ దాని మెరుపును చూడండి. ఆపిల్ చాలా మెరుస్తూ ఉంటే కచ్చితంగా దానిపై రసాయన రంగు వేసి ఉంటుంది. కొన్నిసార్లు తెల్లటి మైనం కారణంగా ఆపిల్ మెరుపు పెరుగుతుంది. నిజానికి సహజ ఆపిల్ మెరుపు తేలికపాటి రంగులో ఉంటుంది.వాసన ద్వారా నకిలీ పండ్లను గుర్తించండిసహజ ఆపిల్‌లు తీపి వాసనను కలిగి ఉంటాయి. కానీ రసాయన పండ్లలో ఆ వాసన ఉండదు. అలాగని అసహ్యకరమైన వాసనా రాదు. అందువల్ల ఆపిల్‌ను కొనుగోలు చేసే ముందు దానిని తేలికగా వాసన చూడండిఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఆంధ్రజ్యోతి బాధ్యత వహించదు.)


# ఈ 5 ఆహారాలు 'యాసిడ్' కంటే తక్కువ కాదు.. రోజూ తింటే లివర్ క్యాన్సర్



కాలేయం మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో చాలా సహాయపడుతుంది. కాలేయం మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది విషకారకాలను తొలగించేందుకు, గ్లైకోజెన్, విటమిన్లు, ఖనిజాల నిల్వలో సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది. పోషకాలను ప్రాసెస్ చేస్తుంది. అందుకే ఆరోగ్యంగా ఉండటానికి కాలేయాన్ని జాగ్రత్తగా కాపాడుకుకోవడం చాలా ముఖ్యం.ఫ్యాటీ లివర్ సమస్య సర్వసాధారణమైన తర్వాత లివర్ క్యాన్సర్ కేసులు వేగంగా పెరిగిపోతున్నాయ్. రాబోయే 20-25 సంవత్సరాలలో లివర్ క్యాన్సర్ కేసులు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం , ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 8,00,000 మందికి పైగా ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలకు లివర్ క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. దీని వలన ప్రతి సంవత్సరం 7,00,000 కంటే ఎక్కువ మంది మరణిస్తారు.

# అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్కు నివేదిక ఇవ్వాలని ఆదేశించిన జాతీయ ఎస్టి కమిషనర్





NATIONAL COMMISSION FOR SCHEDULED TRIBES

NOTICE

File No. NCST/DEV-5445/AP/363/2025-RO-BHUV/RU-III

Date: 15/07/2025

The Collector & District Magistrate,
District- Alluri Sitharamaraju,
Collector'S Office, Sankaran, Koduru, Anakapalli,
Alluri Sitharamaraju, (Andhra Pradesh)-531001

Sub: Representation dated 11.06.2025 received from Shri Panda Rambabu Dora, Sarpanch, PESA Committee and villagers of Jiyyampalem Gram Panchayat of Gangavaram Mandal of ASR District, Andhra Pradesh regarding encroachment of tribal land.

(Dr. P. Kalyan Reddy)
Director

Copy to:
Shri Panda Rambabu Dora,
Jiyyampalem Village, Via-G. Kothapalli,
Jaggampalem Post,
District- Alluri Sitharamaraju,
(Andhra Pradesh)-533285

గంగవరం ప్రతినిధి :01 : భూ కబ్జాలపై ఎస్సీఎస్టీ కి ప్రతి పంచాయతీ నుండి ఫిర్యాదులు చేస్తాం. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను. గురువారం నాడు గంగవరం మండలంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16). రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యాత్రల అక్రమ కట్టడాలను కూల్చాలని చేసే ఉద్యమంలో ప్రతి ఆదివాసి భాగస్వాములు కావాలని ప్రతి పంచాయతీలో ఉన్నటువంటి పిజ్జా కమిటీ తీర్మానం చేసి ఉన్నత అధికారులు. జాతీయ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ ఎస్సీఎస్టీకి ఫిర్యాదు సూచించారు. జిఎం పాలెం గ్రామపంచాయతీ నుండి ఆదివాసి సంక్షేమ పరిషత్ చూసిన మేరకు గ్రామసభ సమావేశం ఏర్పాటు చేసి ఆ పంచాయతీలో ఉన్న నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలను కూల్చి వెయ్యాలని భూ కబ్జాలను అరికట్టాలని జాతీయ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్కు 11/06/2025. లికిత పూర్వంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుకు స్పందించిన కమిషన్ అల్లూరి జిల్లా కలెక్టర్ వారికి వారికి 30 రోజుల్లో నివేదిక అందజేయాలని నోటీసు జారీ చేయడం అయినది. కావున అన్ని జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే పీసా కమిటీ ఇదే విధంగా తమ ప్రాంతాల్లో ఉండే నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలను తొలగించాలని భూకబ్జాలను అరికట్టాలని 1/70. చట్టం పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఇప్పటికైనా ఆదివాసుల మేల్కొనకపోతే ఏజెన్సీ సంపద మొత్తం నాన్ ట్రైబల్ కబంధహస్తాల్లోకి వెళ్లిపోతుందని. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతాల్లో అన్ని మండలాల కేంద్రాల్లో గిరిజన యాత్రలు కబ్జా ఉన్నామని. ఈ కబ్జాలు అన్నిటిని ఆదివాసి ఐక్య సమత్యంలో తొలగించేదాకా పోరాడకపోతే ఏజెన్సీ గ్రామాల్లో కూడా వినాసానికి గురవుతాయని. నాన్ ట్రైబల్ వలసలు వలన ఏజెన్సీ చట్టాలు నీరు గారి పోతున్నాయని ఏజెన్సులో ఓనర్లు దోపిడికి గురవుతున్నారని కావున మన ఆదివాసి ప్రాంతాన్ని కాపాడుకోవాలంటే ఆదివాసులకు గుండెకాయ లాంటి వన్ బై 70 చట్టం పటిష్టంగా అమలు జరగాలని. దీనిపై పార్టీలకు అతీతంగా ఆదివాసులందరూ ఆదివాసులు సంక్షేమ పరిషత్ చేస్తున్న పోరాటాన్ని భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసి ప్రజా ప్రతినిధులు. ఏజెన్సీలో పనిచేస్తున్న ఐఎఎస్ ఐపీఎస్ అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని నిర్లక్ష్యం వహిస్తూ. నాన్ ట్రైబల్ కు వత్తాసు పలుకుతున్న స్థానిక రెవెన్యూ పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా పోరాటం చేయాలని తెలియజేశారు 1/70 చట్టం ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు న్యాయస్థానం ఉత్తర్ వాల్ మేరకు అన్ని రకాల నాన్ ట్రైబల్ అక్రమాలను తొలగించాలని ఈ దిశగా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాన్ ట్రుబుల్ అక్రమ కట్టడానికి కుల్చాలంటే ఉద్యమం మరింత తీవ్రంగా అవుతుందని ఆయన ఎక్కించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిస్థితి జిల్లా అధ్యక్షుడు తీగల బాబురావు. డివిజన్ అధ్యక్షులు మూడుది నూకరాజు. డివిజన్ ప్రధాన కార్యదర్శి చూడు ప్రదీప్ కుమార్ దొర. డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్. గంగవరం మండల కమిటీ కంగాల అబ్బాయి దొర. కలుపుల ప్రసాదు దొర. చూడు ఏడుకొండలు రావు దొర. తీగల చైతన్య తేజ. తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదివాసి సంక్షేమ పరిషత్.

# ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలి

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన మాజీ జడ్జి డాక్టర్ డి.హేమంతకుమార్



పటాన్ చెరు :మనదేశంలోని ప్రతి పౌరుడూ చట్టాన్ని గౌరవించాలని, లేదంటే కోర్టులో తదనంతర పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని మాజీ జిల్లా-సెషన్స్ జడ్జి, తెలంగాణ ఎన్నికల సంఘం న్యాయ సలహాదారు డాక్టర్ డి.హేమంత కుమార్ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని తొలి ఏడాది ప్రేరణ కార్యక్రమం 2025లో భాగంగా, 'చట్టపరమైన హక్కులు, బాధ్యతలను సూచించడం'పై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. పుట్టుక నుంచి మరణం వరకు జీవితంలోని ప్రతి దశలోనూ చట్టం యొక్క ఔచిత్యాన్ని డాక్టర్ హేమంత్ వివరించారు. ర్యాగింగ్ నిరోధక చట్టాలు, ఫోక్సో చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, రాజ్యాంగ నిబంధనలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలతో సహా పలు కీలక చట్టాల గురించి విద్యార్థులకు ఆయన విడమరచి చెప్పారు. ఈ చట్టపరమైన చట్రాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, న్యాయ సలహా కోరుకునే ఎవరైనా జిల్లా న్యాయ సేవా సంఘం చైర్మన్ లేదా కార్యదర్శికి లేఖ రాయడం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని ప్రోత్సహిస్తూ, 'మిమ్మల్ని మీరు తగ్గించుకోకండి. మీరు దృష్టి కేంద్రీకరించినట్లయితే, కోరుకున్నది సాధించవచ్చు అని డాక్టర్ హేమంత కుమార్ స్పష్టీకరించారు. సమర్థవంత మైన అభ్యాస పద్ధతులపై దృష్టి సారించేలా ఆయన ఐసీఆర్ సూత్రాన్ని ప్రవేశపెట్టారు. ఐ అంటే ఆసక్తి (ఇంట్రస్ట్), సీ అంటే ఏకాగ్రత (కాన్సంట్రేషన్), ఆర్ అంటే పున:సమీక్ష (రివిజన్) అని చెబుతూ, ఆసక్తి, ఏకాగ్రతతో క్రమబద్ధమైన పున:సమీక్ష విద్యా విజయానికి కీలకమని నొక్కి చెప్పారు. సోషల్ మీడియాపై అధిక సమయం వెచ్చించడం గురించి ఆయన ప్రస్తావిస్తూ, రోజుకు 45 నిమిషాలు సోషల్ మీడియాకు వెచ్చిస్తే, ఏడాదికి 273 గంటలు వృథా అవుతాయని, అదే సమయాన్ని ఏదైనా ఇష్టమైన అంశాన్ని నేర్చుకోవడానికి కేటాయిస్తే అందులో నైపుణ్యం సాధించవచ్చన్నారు. నేర్చుకునే విధానాల గురించి కూడా డాక్టర్ హేమంత కుమార్ ప్రస్తావించారు. చదవడం ద్వారా 10 శాతం నేర్చుకుంటామని, వినడం ద్వారా 20 శాతం, చూడడం ద్వారా 30, చూస్తూ-వినడం ద్వారా 50, చర్చించడం ద్వారా 70, చేయడం ద్వారా 80, సహచరులకు బోధించడం ద్వారా 95 శాతం నేర్చుకుంటామని ఆయన పేర్కొన్నారు. మనదేశంలోని ప్రముఖ ఇంజనీర్లు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, నార్ల తాతారావు వంటి వారి జీవిత చరిత్రలను చదవడం ద్వారా ప్రేరణ పొందాలని తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు డాక్టర్ హేమంత కుమార్ సూచించారు. సదుద్దేశం, అంకితభావంతో ఇంజనీరింగ్ విద్యను కొనసాగించేలా వారిని ప్రేరేపించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఈశ్వరయ్య పున్నా, అతిథిని సత్కరించడంతో ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

- ప్రభుత్వ ఉపాధ్యాయులు అల్కారి దామోదర్
- అల్కారి దామోదర్ పదవి విరమణ వేడుక
- ఘనంగా సన్మానించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన పూర్వ విద్యార్థులు





రామచంద్రాపురం :ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని ప్రభుత్వ ఉపాధ్యాయులు అల్కారి దామోదర్ అన్నారు. గత 36 సంవత్సరాలుగా అల్కరి దామోదర్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధి నిర్వహణ చేసి గురువారం జహీరాబాద్ లో ప్రభుత్వ పాఠశాలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా 1994-95 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు వారి గురువు అయిన దామోదర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు అల్కారి దామోదర్ మాట్లాడుతూ... గడచిన 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దామని అన్నారు. తాను చదువు చెప్పిన విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తూ ఉండటం చూసి తనకెంతో గర్వంగా ఉంటుందని చెప్పారు. తన పదవి విరమణ రోజున పూర్వ విద్యార్థులు వచ్చి తనకు సన్మానించడం ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఉద్యోగ పదవి విరమణ అనంతరం శేష జీవితం కొనసాగిస్తానని ఆయన తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తిలో క్రమశిక్షణకు మారుపేరైన మా గురువు అల్కారి దామోదర్ మాకు చెప్పిన విద్యాబుద్ధులతో ప్రతి ఒక్కరం ఉన్నతమైన స్థానాలలో ఉన్నామని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దామోదర్ కు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.


## భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో కమ్యూనిటీ హాల్ లో మిగిలిన పనులకు శంకుస్థాపన



పటాన్ చేరు :

భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో కమ్యూనిటీ హాల్ లో మిగిలిన పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. సుమారు రూ. 22 లక్షల వ్యయంతో స్టార్ రూమ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, స్టోర్ రూమ్, ఫ్లోరింగ్ వంటి కీలక పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ గారు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు ఎల్.ఐ.జీ కాలనీ లో జరుగుతున్న వాటర్ డ్రైన్ పనులు మరియు బొంబాయి కాలనీ లోని కమ్యూనిటీ హాల్ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏ.ఈ ఫైజాన్, ఎల్.ఐ.జీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి,బి.ఆర్.ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ చిన్న, మ్యాక్ సొసైటీ కాలనీ అధ్యక్షులు సలీం, సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్లు పాపయ్య, దుర్గా రెడ్డి, రామరావు, మహిళా నాయకురాలు కళ్యాణి, నిర్మల, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పన్నుల ఎఫెక్ట్.. స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు




ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి భారత దిగుమతులపై 25 శాతం పన్నులతో పాటు జరిమానా కూడా విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో దేశీయ సూచీలు నష్టాలను చవిచూశాయి. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల బాట పట్టాయి. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుని లాభాల్లోకి వచ్చినప్పటికీ తిరిగి నష్టాల్లోకి జారిపోయింది. చివరకు సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో రోజును ముగించాయి బుధవారం ముగింపు (81, 481)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 700 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ మధ్యాహ్నం వరకు లాభనష్టాలతో దోబూచులాడింది. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి ప్రవేశించింది. ఇంట్రాడే కనిష్టం అయిన 80, 695 నుంచి ఒక దశలో ఏకంగా 1100 పాయింట్లకు పైగా లాభపడి 81, 803 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివరి గంటల్లో మళ్లీ నష్టాల బాట పట్టింది. చివరకు సెన్సెక్స్ 296 పాయింట్ల నష్టంతో 81, 185 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నడించింది. చివరకు 86 పాయింట్ల నష్టంతో 24, 768 వద్ద రోజును ముగించింది.

సెన్సెక్స్‌లో కేన్స్ టెక్నాలజీస్, డెలివరీ, గోద్రేజ్ కన్స్యూమర్, హెచ్‌యూఎల్, ఏబీ క్యాపిటల్ షేర్లు లాభాలు ఆర్జించాయి. హిందుస్థాన్ కాపర్, ఆర్తి ఇండస్ట్రీస్, బిర్లాసాఫ్ట్, ఇండస్ టవర్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 541 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 188 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.59గా ఉంది.

## 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ నాయకులు పులుపు

**తాడిపత్రి ప్రతినిధి:31** :అనంతపురం జిల్లా 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో సిపిఐ పార్టీ నాయకులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకట రాముడు యాదవ్, జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల క్రితమే భారతీయులను బ్రిటీష్ బానిసత్వం నుండి విముక్తి కలిగించాలని, కుల వివక్ష, మతం, మూఢ విశ్వాసాలను, నిరక్షరాస్యతను పారదోలేందుకు వీరోచిత పోరాటాలు నడిపిన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్ లో ఆవిర్భావం రోజు నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం, సోషలిజం స్థాపన, కష్ట జీవుల రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగిన, సాగుతున్న ఏకైక రాజకీయ పార్టీ.భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో అనేక ప్రజాహిత చట్టాలైన భూసంస్కరణ చట్టం, రాజాభరణాల రద్దు. వెట్టిచాకిరి విముక్తి, జమీందారీ, జాగీర్దారి విధానాల రద్దు, బ్యాంకుల జాతీయం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు లాంటి అనేక



చట్టాలు రావడంలో కీలక పాత్ర పోషించింది సిపిఐ, సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి నిజాం నవాబుల దుష్ట పాలన నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ, నిత్యం ప్రజల పక్షాన నిలబడి, కార్మికుల, కర్షకుల, కష్టజీవుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేస్తున్నది. అనంతపురం జిల్లాలో కరువు నివారణ, సాగునీరు, త్రాగునీరు సాధించడం కోసం కోసం అనేక నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ,అనంత పురం జిల్లాలో ఉద్యోగ, కార్మిక సమస్యల సాధన, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు, శాశ్వత పని ఉన్నచోట శాశ్వత ఉద్యోగాల కల్పన, రైతులు పండించినపంటల గిట్టుబాటు ధరలకు ప్రత్యేక చట్టం, వ్యవసాయ రుణాల రద్దు, మహిళా సాధికారత, మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాల నిర్మూలన, విద్యారంగ సమస్యల పరిష్కారం, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన తదితర సమస్యల పై పై అనునిత్యం పోరాటం కొనసాగిస్తున్న సిపిఐ , జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్ లో, రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న నేపథ్యంలో భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసేందుకు, ప్రజాందోళనలకు ప్రజలను సమాయత్తం చేసేందుకు అనంతపురం జిల్లా సిపిఐ 25వ మహాసభలు ఆగస్టు 12,13 తేదీలలో అనంతపురంలో జరగనున్న జిల్లామహాసభలను వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ నాయకులు గరిడి శివన్న నబి రసూల్ పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు

**ఎమ్మిగనూరు** :ఈ వినతిలో ఆయన కర్నూలు నుంచి ఎమ్మిగనూరుకు ఉన్న రహదారిని జాతీయ రహదారి స్థాయికి మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ రహదారి వ్యవసాయానికి కీలకంగా ఉండడంతో పాటు, మంత్రాలయం, ఆదోని వంటి ప్రధాన కేంద్రాలను కలుపుతుంది. ప్రస్తుతం ఈ రహదారి దుర్గతిలో ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఆటంకంగా మారింది. అత్యవసర వైద్యసేవలందకుండా ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలియజేశారు.

ఈ రహదారి జాతీయ రహదారి స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం



వల్ల ప్రాంతీయ అనుసంధానత మెరుగవుతుంది, వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర వాణిజ్య సరుకుల రవాణా సులభతరం అవుతుందన్నారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు త్వరగా అందించేందుకు వీలవుతుంది. దీనివల్ల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేశారుదానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే ఈ రహదారిని నిర్మించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.ఎమ్మెల్యే గారి వెంట కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు కర్నూలు ఎంపీ నాగరాజు మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు

## రంపచోడవరం నియోజకవర్గం లో గల అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి

**రంపచోడవరం ప్రతినిధి:01** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో అక్రమ క్వారీ వివరాలతో ఐటిడిఏ పిఓ కు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు. గురువారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16). బృందం రంపచోడవరం నియోజకవర్గం లో గల పలు అక్రమ మైనింగ్ లపై లికిత పూర్వంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ. రంపచోడవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ క్వారీలపై గ్రానెట్ తవ్వకాలు రంగు రాళ్ల తవ్వకాలు. గ్రానైట్ తవ్వకాలు కొనసాగుతుందని వాటన్నిటిని పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు దీనిపై స్పందించిన పిఓ రంపచోడవరం సభ కలెక్టరు వారి విచారణకు అధికారులు నియమిస్తామని విచారణ చేయిస్తామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు అనంతరం కార్య కర్తలతో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ రంపచోడవరం నియోజవర్గంలో ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ మాఫియా రెచ్చిపోతుందని ఇలాగే వదిలేస్తే ఏజెన్సీలో ఉన్నటువంటి ఖనిజ సంపద అంతా కూడా గ్రానైట్ దోచుకో పోతారని ఆయన



ఆవేదన వ్యక్తపరిచారు. ఏజెన్సీలో చట్టాలు విరుద్ధంగా కొనసాగుతున్న మైనింగ్ లపై ప్రభుత్వం. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. మైనింగ్ మారిపే స్థానికంగా ఉన్నటువంటి కొంతమంది ట్రైబల్ను మచ్చిక చేసుకుని కొంతమంది బినామీలుగా పెట్టుకొని ఏజెన్సీ కనీస సంపదను విచ్చలవిడిగా దోచుకుంటున్నామని ఆదివాసి ప్రజలను దీన్ని గమనించాలని ఆయన ఆయన పితుకు పలికారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా నిబంధన మేరకు సొసైటీ ద్వారా మాత్రమే మైనింగ్ కొనసాగించాలని కానీ కొంతమంది మైనింగ్ అధికారులు సింగల్ వ్యక్తులకు కూడా తప్పుడు పద్ధతిలో లీజుకు ఇస్తున్నారు అని. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం ఆయన అన్నారు. సార ప్యాకెట్లు బిర్యాని ప్యాకెట్లు అమ్ముడుపోయి మైనింగ్ మాఫియాలకు సపోర్ట్ చేస్తే ఏజెన్సీలో ఆదివాసి భవిష్యత్తు తరాలకు అన్యాయం చేసిన వాళ్లు మౌతామని జాతి మొత్తం అనుభవించాల్సి వంటి ఏజెన్సీ ప్రాంతాలు వరుసలుగా నాన్ ట్రైబల్ దోసుకుంటున్నారని అటువంటి వాళ్లకి తొత్తులుగా కొంతమంది ఆదివాసులు ఉంటున్నారని ఇది ఆదివాసి సమాజానికి శ్రేయస్కారం కాదని ఇప్పటికైనా ఆదివాసీల్లో మార్పు రావాలని మన ప్రాంతం ఓనర్లకు మనమే పొందాలని వాటి ద్వారా వచ్చే ఆర్థిక లబ్దం కూడా ఆదివాసి గ్రామాలకు అభివృద్ధి చెందుతుందని హితవు పలికారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ తవ్వకాలు అరికట్టే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమాన్ని ఆపదని రాబోయే రోజుల్లో దీనిపై ఉద్యమం మరింత ఉధృత్వంగా ఉంటుందని ఈ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పెదాల బాబురావు. డివిజన్ అధ్యక్షులు మూడుగ నూకరాజు. జోడి ప్రతి దొర. గంగుల అబ్బాయి దొర. పీతా ప్రసాద్. చూడు ఏడుకొండలు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను.

## శిథిలమైన దేవాలయ స్థలంలో అక్రమ నిర్మాణం , ఉద్రిక్తతకు దారి తీసిన ఇంటి అరుగు వ్యవహారం

**గార్లదిన్నె జులై 31-7-2025** :అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామ పరిధిలో శిథిలమైన దేవాలయ స్థానంలో ఒక వ్యక్తి అక్రమంగా అరుగును నిర్మించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిందని .పురాతన కట్టడాలు మతపరమైన ప్రదేశాలను పరిరక్షించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తుంది. ఇల్లూరు గ్రామ పరిధిలో పూర్తిగా శిథిలమైన నల్లమ్మ గుడి దేవాలయ స్థలంలో ఒక వ్యక్తి తన ఇంటికి అరుగును నిర్మించారు.ఈ నిర్మాణం పూర్తిగా అక్రమం అని దేవాలయ స్థలంలో ఎటువంటి నిర్మాణాలకు అనుమతి లేదని గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.పురాతన మరియు శిథిలమైన దేవాలయాలు మన వారసత్వం వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇలాంటి అక్రమ నిర్మాణాలు ఉపేక్షిస్తే భవిష్యత్తులో మరిన్ని అక్రమాలు జరుగుతాయని స్థానికులు వాపోతున్నారు.దేవాలయ స్థల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే ఈ దేవాలయ స్థలంలో గతంలో ఖాళీగా ఉండటం వల్ల



అక్రమంగా దేవాలయ స్థలంలో అంగన్వాడి కేంద్రం నిర్మించారని దేవలయ స్థలంలో నిర్మించడం మా మనో భావాలు దెబ్బతిన్నాయని,ఆ అంగన్వాడి కేంద్రం,నిర్మించినప్పటి నుండి ఉపయోగంలో లేదని,అంగన్వాడి కేంద్రం నిర్మించిన వెంటనే దేవాలయ స్థలం కాబట్టి గోడలు చిలి శిథిలావస్థకు చేరుకుంది.నిరుపయోగంగా ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తొలగించి,పూర్వం ఉన్నటువంటి నల్లమ్మ గుడి దేవాలయాన్ని తిరిగి నిర్మిస్తామని గ్రామస్తులు అధికారులను కోరుతు న్నారు. గ్రామస్థాయి, మండలాధికారులు వెంటనే స్పందించి అక్రమంగా



నిర్మించిన ఇంటి అరుగును మరియు దేవాలయాల్లో స్థలంలో ఉన్నటువంటి నిరుపయోగంగా శిథిలావస్థకు చేరుకున్న టువంటి అంగన్వాడి కేంద్రాన్ని తొలగించేందుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ అక్రమ నిర్మాణం దేవాలయ పరిరక్షణ ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.అధికారులు తక్షణమే స్పందించి,అక్రమ నిర్మాణాన్ని తొలగించి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాల్సిన చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని ప్రజలు కోరుతున్నారు

# ఎన్నికల కమిషనర్ ను కలిసిన

- వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నేతల బృందం

**రాయచోటి జులై 31** :ఆగస్టు 12 న జరగబోయే స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్ సిపి నేతలు మల్లాది విష్ణు,దేవినేని అవినాష్, ఎం ఎల్ఏ సి మొండితోక అరుణ్ కుమార్ ల బృందం రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని ని కలిసింది.ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలని ఈసీ కి వినతి పత్రం సమర్పించారు.ఆగస్టు 12 న జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలి: శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ ఆగస్టు 12 న జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేఖంగా వ్యవహరిస్తోందన్నారు.ప్రతిపక్షనేతపర్యటనలను అడ్డుకుంటున్నారని, ముళ్ళకంచెలు, బారికేడ్లు పెట్టి అడ్డుకుంటున్నారన్నారు.తిరుపతి, తిరువూరు,కుప్పంవంటి మున్సిపల్ ఉప ఎన్నికలలో దుర్మార్గంగా వ్యవహరించా రన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలని,పటిష్టమైన భద్రత కల్పించాలని,సిసి కెమెరాల నిఘా మధ్య ఎన్నికలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలను



నామినేషన్లు వేయనీయకుండా అధికార పార్టీ నేతలు బెదిరింపులకు దిగుచున్నారని,ఆన్ లైన్ నామినేషన్ లకు అనుమతించాలని ఈసి ని కోరామని, సాఫ్ట్ వేర్ కూడా రెడీ గా ఉందని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే ఆన్ లైన్ నామినేషన్ల స్వీకరణ చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని ఎన్నికల కమిషనర్ తెలిపారన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, దౌర్జన్యాలకు అధికార పార్టీనేతలు పాల్పడు తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలు గుణపాఠం చెపుతారని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్






**కర్నూలు** :రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గారు స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, , రిపేర్స్, రెనోవేషన్, రెస్టోరేషన్ ఆఫ్ వాటర్ బాడీస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారుకలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, జల వనరుల శాఖ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, సీపీఓ హిమ ప్రభాకర్ రాజు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు

## 5వ తేది జరిగే ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని సిపిఎం పిలుపు




**ఆస్పరి మండలం** : ఆస్పరి మండల కేంద్రంలో. స్థానిక సిపిఎం పార్టీ ఆఫీస్ నందు. వామపక్షాలు ప్రజా సంఘాల ఐక్యవేదిక. ఆధ్వర్యంలో. స్మార్ట్ మీట ర్లును.. వ్యతిరేకించాలని. అదేవిధంగా. ఆగస్టు 5వ తేదీన. మండల కేంద్రంలో. కరెంటు ఏఈ.ఆఫీస్ ముందు. జరిగే ధర్నాను జయప్రదం చేయాలని.రౌండ్ టేబుల్ సమావేశం. నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.బి.బాలకృష్ణ

సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి. రమేష్ సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మసాలా రవి. రజక సంఘం మండల కార్యదర్శి ఈరన్న. రైతు సంఘం నాయకులు చిన్న మల్లేష్. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తరుణ్. యువజన సంఘం విద్యార్థి.సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు** :పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్ర మాలలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు అమరేందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

- రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు** :నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీకి చెందిన బిక్షపతి గత కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతు న్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు.

## ఎలైట్ రైటర్స్ అసోసియేషన్‌కు నూతన మీడియా ఇంచార్జిగా ఎన్. శ్రీకాంత్

**కరీంనగర్** :సాహిత్య అభివృద్ధికి కృషిచేస్తున్న ఎలైట్ రైటర్స్ అసోసియేషన్ ప్రచార విభాగం మీడియా ఇంచార్జిగా కరీంనగర్‌కు చెందిన సాహితీ ప్రియుడు ఎన్. శ్రీకాంత్ నియమితులైనట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పలు జాతీయ అంతర్జాతీయ అవార్డుల గ్రహీత డా. చిటికెన కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సంస్థ కార్యక్రమాలకు ప్రజల్లో ప్రచారం కల్పించడంలో, సామాజిక మాధ్యమాల వేదికగా సంఘటితంగా అభిప్రా యాలను పంచుకోవడంలో శ్రీకాంత్ సేవలు ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంస్థ కార్యనిర్వాహక సభ్యులు కందాళ పద్మావతి, వసంత లక్ష్మణ్, కట్టెకోల విద్యుల్లత, రామగిరి సుజాత తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

# టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరిగితే చర్యలు తప్పవు







**అనంతపురం** :జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ .ఐపిఎల్ అనంతపురం నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న150 టూవీలర్ల సైలెన్సర్లు, 300 హార్న్ లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించిన జిల్లా ఎస్పీ అనంతపురంలో టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ .ఐపిఎల్ ఉక్కుపాదం మోపారు. అనంతపురం నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న 150 టూవీలర్ల సైలెన్సర్లు, 300 ఆటోల హార్న్ లను స్థానిక క్లాక్ టవర్ సమీపంలో ఎస్పీ ఈరోజు రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అసౌకర్యానికి గురి కావడమే కాకుండా శబ్ద కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఒక్కోసారి సాటి వాహన చోదకులు ఏకాగ్రత లోపించి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో కంపెనీ ఇచ్చే సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని వాహనదారులకు సూచించారు. అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్ల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా.. వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తల్లి దండ్రులు కూడా ఆలోచించాలి. రూ. 30 వేల విలువ చేసే సైలెన్సర్లు ప్రత్యేకంగా టూవీలర్లకు బిగించుకుంటున్నారంటే ఆ డబ్బు పిల్లలకు ఏవిధంగా వస్తుందో ఆలోచించాలన్నారు.

బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.

**■ వాహనాలు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేస్తే వెహికల్ వీల్ లాక్స్ తో చర్యలు**

అనంతపురం, పరిసర ప్రాంతాల్లోని రహదారులపై ఎక్కడబడితే అక్కడ వాహనాలను పార్క్ చేసి ప్రజలకు అసౌకర్యం... వాహనాల రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా ఫైన్స్ విధిస్తామన్నారు. రహదారులపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన వాహనాల కోసం కొత్తగా " వెహికల్ వీల్ లాక్స్ " ఉపయోగిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమన్నారు. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు టూవీలర్ల వల్లేనని... అందునా హెల్మెట్లు ధరించని వారే అధికంగా మృత్యువాత పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు వెంకటేష్ నాయక్ , శ్రీకాంత్ యాదవ్ , శాంతిలాల్ , జగదీష్ ... ఎస్సై లు శ్రీనివాస్ , రుష్యేంద్రబాబు, ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా రైతు సమస్యలపై అనంత




**అనంతపురం,** :అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశం అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ గత ఏడాది మారిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కోరల్లో చిక్కుకుంది. రైతాంగంపై వరుణుడి కటాక్షం లేదు.. పాలకుల కరుణ లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు ఉంది. కానీ ఈ ఏడాది కార్తెలు అయిపోయినా ఇప్పటి వరకు కేవలం 3.94 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ 8 లక్షల ఎకరాలకు పైగా సాగు చేసేవారు. కానీ నేడు 1.63 లక్షల ఎకరాల్లోనే విత్తనం సాగు చేశారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో ఆలోచన చేసే పరిస్థితి లేదు. రైతాంగం, వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులపై జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆలోచన చేయకుండా కాలయాపన చేస్తున్నారు.వ్యవసాయ అధికారుల నుంచి కలెక్టర్ వరకు కరువు పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. చంద్రబాబు వస్తూ వస్తూ వెంబడే కరువు తీసుకొస్తారు. కరువు%-%చంద్రబాబు కవలపిల్లలు. ఆనాడు అపరభగీరథుడు పైనుంచి గంగను తీసుకొచ్చినట్లు చంద్రబాబు ఎప్పుడొచ్చినా కరువు తీసుకొస్తాడు" అని రాయలసీమలో అంటుంటారు. గత ఏడాది, ఈ ఏడాది పరిస్థితులు చూస్తే అలాగే ఉంది.తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నాయి. అవి సముద్రం పాలవుతున్నా ప్రణాళిక లేక పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు.వైఎస్ జగన్ హయాంలో ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించేది. చంద్రబాబు వచ్చాక రైతులే ప్రీమియం చెల్లించాలని నిబంధన పెట్టారు. బీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినా చాలా మంది రైతులు కట్టలేదు. వైఎస్ జగన్ హయాంలో పీఎం కిసాన్తో కలిపి రైతు భరోసా కింద ఏటా రూ.13500 పెట్టుబడి సాయం అందజేశాం.గత ఎన్నికల సమయంలో కేంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రంతో కలిపి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది రైతుకు ఎగనామం పెట్టారు. ఈ ఏడాది కేంద్రంతో ముడిపెడుతున్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో దాదాపు 53 లక్షల 58 వేల మంది రైతులకు రైతు భరోసా అందజేశాం.ఉమ్మడి అనంతపురంలో వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు 5 లక్షల 74 వేల మందికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందజేశాం. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఎంత మందికి ఇస్తారో తెలియదు. రైతులు ఈ%-%కేవైసీ, ఎన్పీసీఐ లింక్ కష్టాలు పడుతున్నా అధికార యంత్రాంగానికి పట్టడం లేదు. హెచ్ఎల్సీ కింద అక్కడక్కడా నాట్లు వేద్దామనుకుంటే ఎరువుల కొరత వేధిస్తోంది. రెండు నెలల క్రితమే మీడియా సమావేశంలో ఎరువుల ప్రస్తావన తెచ్చాం. కానీ ప్రభుత్వంలో స్పందన లేదు.

ఈ రోజు రైతాంగం బ్లాక్లో ఎరువులు కొంటున్న పరిస్థితి. అక్కరకు లేని ఫర్టిలైజర్స్ కొంటేనే ఎరువులు ఇస్తామంటున్న పరిస్థితి ఉంది. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతాంగాన్ని ముంచుతున్నారు.ఓ వైపు భూగర్భ జలాలు అడుగంట పోతున్నాయి. బోర్లన్నీ ఎండిపోతున్నాయి. రిగ్గులు రేట్లు పెంచేశారు. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువ. ఆ రైతుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది.ఇప్పటికైనా మంత్రులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయంపై సమీక్ష చేయండి. గత ఏడాది ఖరీఫ్, రబీలో ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి తెస్తారా? ఐఏబీ (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్) సమావేశం ఇంకా పెట్టలేదు. నీరు ఉన్నా తెచ్చుకోలేని పరిస్థితి ఉంది.మేం రైతులు, ప్రజాసమస్యలపై మాట్లాడితే దూషించడం వరకే ప్రజాప్రతినిధులు పరిమితం అవుతున్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ఎన్నడూ చూడలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటనలకే పరిమితం కావద్దు. రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలి. సంక్షేమ పథకాల్లో ఎలా కోతలు పెట్టాలా? అనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉంది. తల్లికి వందనం కూడా అలాగే చేశారు. ఇప్పుడు అన్నదాత సుఖీభవలో కూడా కొర్రీలు పెట్టి రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదు. రైతు భరోసా కేంద్రాలు ఉన్నా అక్కడ సిబ్బందిని వాడుకోని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాల కారణంగా జిల్లాలో వలసలు తగ్గిపోయాయి. కానీ నేడు మళ్లీ వలసలు ప్రారంభం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే కలిసి వచ్చే పార్టీలు, రైతులతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నాం.

## చింతలపూడిలో పట్టణంలో నూతనంగా నిర్మించిన సన్ లైఫ్ హాస్పిటల్ ని ప్రారంభించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి జిల్లా :** ప్రతిపాడు శాసనసభ్యులు బూర్ల రామాం జనేయులు, చింతలపూడి మాజీ శాసనస భ్యులు మద్దాల రాజేష్ కుమార్, వారితోపాటు డాక్టర్ మద్దాల జె జ్యోత్స్న మరియు డాక్టర్ మద్దాల చైతన్యకుమార్ లు పాల్గొన్నారు,సన్ లైఫ్ హాస్పిటల్ అత్యాధునిక సౌకర్యాలతో, చింతలపూడి ప్రజలకు అందుబాటులో ఉందని ప్రజలందరూ కూడా ఈ యొక్క సదవకాశాన్ని ఉపయోగించుకొవాలని శాసనసభ్యులు బోర్లా రామాంజనేయులు తెలియజేసారు, ఈ కార్యక్రమంలోడాక్టర్ మద్దాల చైతన్య కుమార్ మరియు కోటమ నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్మాజీ గూడెం లోని శ్రీ విద్యా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులు సెల్ వాడకంపై నష్టాలు లాభాలు పై అవగాహన సదస్సు





**ఏలూరు జిల్లా :**లింగపాలెం మండలం ధర్మాజీగూడెం లోస్థానిక శ్రీ విద్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సెల్ ఫోన్ వాడకం వలన లాభాలు నష్టాలు తెలియజేస్తూ సెల్ ఫోన్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అంశంపై టీచర్లు కూడా అనేకమైన విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకన్న బాబు పాల్గొన్నారు స్కూల్ డైరెక్టర్ కరస్పాండెంట్ చలసాని రత్నాకర్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


## లింగపాలెం మండలంలోని ఎడవల్లి ఎర్రంపల్లి మధ్యలో నకిలీ ఏరువు ముందుకట్టల మినీ ట్రక్ పట్టివేత





**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం ఎడవల్లి నుండి ఎర్రంపల్లి మీదుగా చింతలపూడి వెళుతున్న మినీ ట్రక్ లో నక్లి ఏరువుమందులు వెళ్తున్న సమాచారాన్ని తెలుసుకొని మినీ ట్రక్కులో ఉన్న 140 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా. ఏడిఏ. సుబ్బారావు. లింగపాలెం చింతలపూడి వ్యవసాయ అధికారులు ప్రదీప్ కుమార్ మురళీకృష్ణ స్వాగతం చేసుకుని సిక్స్ 6%ూ% కేసు నమోదు చేస్తున్నట్లు లింగపాలెం వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు.

## అడ్డతీగల:5,293 మందికి 2.19 కోట్లు మంజూరు



**అల్లూరి జిల్లా :**
అడ్డతీగల మం డలంలో 5,293 మందికి పింఛన్లు రేపు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో కె, ఆర్ విజయ గురువారం తెలిపారు. దీనికోసం ప్రభుత్వం రూ 2,19, 55,500 కోట్లు విడుదల చేసింద న్నారు. సచివాలయం సిబ్బంది శు క్రవారం ఉదయమే ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేయడం జరుగుతుం దన్నారు. లబ్ధిదారులు ఇళ్లవద్దే ఉండి సిబ్బందికి సహకరించాలని కోరారు.

# చంద్రగిరిలో 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' ప్రారంభం

- జగనన్న హయాంలో సంక్షేమం.. బాబు పాలనలో సంక్షోభం..
- రాష్ట్ర ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం..
- అబద్ధాలతో అధికారం చేపట్టి.. అందరినీ మోసం చేశారు
- మీ ఇళ్లకు వచ్చే కూటమి నేతలను చొక్కా పట్టుకుని అడగాలి
- అక్రమ అరెస్టులతో భాస్కర్ను ఎవ్వరు భయపెట్టలేరు
- అదే అక్రమ కేసులో మోహిత్రెడ్డిని ఇరికించడం దుర్మార్గం
- ప్రారంభోత్సవ సభలో జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన







**తిరుపతి** :'జగనన్న పాలనలో ప్రజలకు సంక్షేమం అందింది.. బాబు ప్రభుత్వంలో సంక్షోభం తప్ప సంక్షేమం కంటికి కనిపించడం లేదు.. ఎన్నికలపుడు మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం.. అబద్ధాలతో అధికారం చేపట్టిన చంద్రబాబు, పవన్ కల్యాణ్లు ఏడాది గడిచినా ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.. అందరినీ మోసం చేశారు.. అన్ని వర్గాల ప్రజలు జగనన్నే మేలు అనుకునేలా చేస్తున్నారు.. సూపర్ సిక్స్ పథకాలను అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తుకోవడం లేదు.. ఉచిత గ్యాస్ ఇస్తామన్నారు.. తుస్సు మనిపించారు.. ఇదిగో అమ్మకు వందనం అన్నారు.. ఎవ్వరికీ అందకుండా చేశారు.. ఆడబిడ్డ నిధి అన్నారు.. ఆ పథకాన్ని ఆమడదూరం చేసేశారు.. నిరుద్యోగులకు శఠగోపం పెట్టారు.. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు.. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఒక్కటి అమలు చేయకుండా మోసం చేశారు.' అంటూ వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్రెడ్డి ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో గురువారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని భూమన చేతులు మీదుగా ప్రారంభించారు. వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్రెడ్డి ఆధ్వర్యంలో బాబు చేసిన మోసాలతో పాటు చెవిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, కక్ష సాధింపు చర్యలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. ఎన్నికలకు ముందు మాయమాటలు చెప్పడం, అధికారంలోకి వచ్చాక దానిని మాయచేసి మోసం చేయడానికి ప్రతిపక్షంపై నిందలు వేయడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ అన్న కార్యక్రమంలో చంద్రబాబు మోసాన్ని ప్రజలకు బట్ట బయలు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, అప్పుడే చంద్రబాబు మళ్లీ మోసం చేశారన్న నిజం ప్రజలకు తెలుస్తుందన్నారు. జగనన్నకు అతి దగ్గరగా వున్నందునే తన తమ్ముడు చెవిరెడ్డి భాస్కర్రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి జైలులో 44 రోజులుగా బధించారని, అదే కేసులో భాస్కర్ బిడ్డ చెవిరెడ్డి మోహిత్రెడ్డిని కూడా ఇరికించడం దుర్మార్గమన్నారు. ఇలాంటి విషయాలు పచ్చ పత్రికలు ముందే రాస్తాయని, ఎల్లో మీడియా ఓ కట్టు కథను అల్లుతాయని.. పోలీసుల ఆ కథను క్రమంగా అమలు చేస్తున్నారని ఆరోపించారు. పాతికేళ్లు నిండిన చెవిరెడ్డి మోహిత్రెడ్డిని జైలుకు పంపాలని ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు అంతా ఇంతా కాదని, అయితే ఏ తప్పు చేయకుండా జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన వారు రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదుగుతుండగా అక్రమంగా జైలుకు పంపిన వారి జీవితాలు మాత్రం పతనం కాక తప్పవని హెచ్చరించారు. అందుకు ఉదాహరణగా గతంలో సోనియాగాంధీ, చంద్ర బాబు ఇద్దరు కుట్రలు చేసి వైఎస్ జగన్పై 18 రకాల కేసులు పెట్టి 18 నెలల పాటు జైలులో బంధిస్తే, ఆ తరువాత బయటకు వచ్చిన జగన్ విక్రమార్కునిలా దూసుకువచ్చి ముఖ్యమంత్రి పీఠం ఎక్కారన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం మళ్లీ జగన్ను జైలుకు పంపుతుందని.. అందులో భాగమే ఆయన చుట్టు వున్న వారిని అక్రమ కేసుల్లో ఇరికించారన్నారు. చంద్రబాబు మోసాలు, చెవిరెడ్డి కుటుంబంపై ఆయన ప్రభుత్వం చేస్తున్న కుట్రలను చంద్రగిరి నియోజ కవర్గంలోని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాల్సిన బాధ్యత పార్టీ క్యాడర్ తీసుకోవాలని సూచించారు. అండగా నిలబడ్డ వారందరినీ గుర్తు పెట్టుకుంటాచంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి కుటుంబానికి కష్టం వస్తే ఆ కుటుంబానికి మేమున్నామని అండగా నిలబడి రోడ్డెక్కిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటా.. రేపు మన పార్టీ అధికారంలోకి వచ్చాక అందరికీ చేయగలిగినంత సాయం చేసి రుణం తీర్చుకుంటానని చెవిరెడ్డి మోహిత్రెడ్డి మాట ఇవ్వడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. చంద్రగిరి నుంచి తాను ప్రాథినిత్యం వహించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నా.. ఏ మాత్రం భయపడకుండా తమకు అండగా నిలిచి అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆందోళనలు చేయడం చూస్తుంటే పార్టీ శ్రేణుల రుణం ఎన్నటికీ తీర్చుకోల మనిపిస్తో ందన్నారు. తమ కుటుంబానికి కష్టం వస్తే మీ కుటుంబంలో ఒక్కరికి భావించి ఆరు మండలాల్లో వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పోరాడటం చూస్తుంటే తనకు కొండంత బలం అండగా నిలబడిందన్న ధైర్యం కలుగుతోందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంగా ఎన్ని మోసాలు చేశారో అన్నీ ప్రజలకు చెప్పే సమయం వచ్చిందన్నారు. జగనన్న ఆదేశాలు మేరకు పార్టీలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తమ తమ గ్రామాల్లోకి వెళ్లి బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా ఈ ప్రభుత్వం చేసిన మోసం, చెప్పిన అబద్ధాలను వివరించాలన్నారు. అంతేకాక ఆ నాడు ఏం చెప్పారన్న విషయాలు అందరికీ తెలిసేలా బాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ ఆ కుటుంబం ఎంత నష్టపోయారో వివరిం చాలన్నారు. ఎన్నికలకు ముందు ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఇస్తామన్న రూ.1500లు, నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ బృతి రూ.3వేలు ఎక్కడ ఇచ్చారో నిజం చెప్పాలని నిలదీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి ముందుగా లబ్ధిదారులే డబ్బులు కడితే ఆ తరువాత వారి అకౌంట్లకు పంపుతామని చెప్పిన చంద్రబాబు అందరినీ మోసం చేశారన్నారు. పచ్చి అబద్ధాలు చెప్పి అందలమెక్కిన చంద్రబాబుతో పాటు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఇళ్ల వద్దకు వచ్చినపుడు చొక్కాపట్టుకుని అడగాలని సూచించారు. చివరగా రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూ ఆర్ కోడ్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్రెడ్డి, ఆరు మండలాల నుంచి వచ్చిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, సీనియర్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతి నిధులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

# కంగారూల దేశానికి కుర్ర దళం

భారత క్రికెట్ నియంత్రణ మండలి తాజాగా ఆస్ట్రేలియా టూర్ కోసం అండర్-19 జట్టును ప్రకటించింది. ఈ టూర్‌లో భారత యువ జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడనుంది. సెప్టెంబర్ 2025లో జరిగే ఈ సిరీస్ యువ క్రికెటర్లకు తమ సత్తా చాటేందుకు మంచి అవకాశమని చెప్పవచ్చు.యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఈ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్ టూర్‌లో అతడు చూపించిన ప్రతిభ ఈ ఎంపికకు కారణమైంది. ఇంగ్లండ్‌లో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో 3-2 తేడాతో భారత్ విజయం సాధించగా, రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ డ్రాగా ముగిసింది. వైభవ్ లాంటి యువ క్రీడాకారులు ఈ టూర్‌లోనూ తమ ఆటతీరుతో ఆకట్టుకోవాలని ఆశిస్తున్నారు. ఆయుష్ మాత్రే నాయకత్వంఈ టూర్‌కు ఆయుష్ మాత్రే జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ టూర్‌లో కూడా అతడు నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించాడు. తన సారథ్యంలో భారత యువ జట్టు ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచింది. దీంతో ఆయుష్ నాయకత్వంలో ఆస్ట్రేలియా గడ్డపై భారత యువ క్రికెటర్లు తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.టూర్ షెడ్యూల్‌సెప్టెంబర్ 21 నుంచి ఈ టూర్ మొదలు కానుంది. మూడు వన్డే మ్యాచ్‌లు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు జరగనున్నాయి. అలాగే, మొదటి మల్టీ-డే మ్యాచ్ కూడా ఈ తేదీల్లోనే ఉంటుంది. రెండో మల్టీ-డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి మొదలవుతుంది. ఈ మ్యాచ్‌లన్నీ నార్త్‌లో జరగనుండగా, రెండో మల్టీ-డే మ్యాచ్ మాకేలో ఆడనున్నారు.జట్టు వివరాలుఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, రాహుల్ కుమార్, అభిగ్యాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబ్రిష్, కనిష్క్ చౌహాన్,




నామన్ పుష్పక్, హేనిల్ పటేల్, డి. దీపేష్, కిషన్ కుమార్, అన్మోల్‌జీత్ సింగ్, ఖిలన్ పటేల్, ఉధవ్ మోహన్, అమన్ చౌహాన్ కలరు.ఆస్ట్రేలియా గడ్డపై సవాల్ఇంగ్లండ్ టూర్‌లో సాధించిన విజయాలతో ఉత్సాహంగా ఉన్న భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా గడ్డపై కూడా అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. ఆస్ట్రేలియా జట్టు ఇండియాకు గట్టి పోటీ ఇవ్వనుంది. ఈ టూర్‌లో భారత యువ క్రికెటర్లు తమ బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరచాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# గంభీర్‌కు ఆ హక్కుంది గిల్

ఓవల్ చీఫ్ క్యూరేటర్ ఫోర్టిసతో ఘర్షణ విషయంలో కోచ్ గంభీర్‌కు గిల్ మద్దతుగా నిలిచాడు. పిచ్‌ను పరిశీలించడానికి భారత కోచ్‌కు హక్కుందన్నాడు. ఇదో అనవసర వివాదమని అభిప్రాయపడ్డాడు. భారత సహాయ సిబ్బంది వికెట్‌ను పరిశీలించడానికి వెళ్లినప్పుడు.. దూరం నుంచే చూడాలని ఫోర్టిస్ చెప్పడంతో అతడిపై గౌతీ ఫైర్ అయ్యాడు. 'ఇలా దూరం నుంచే చూడాలని చెప్పడం ఇంతకుముందు ఎన్నడూ జరగలేదు. వికెట్‌ను పరిశీలించడం కెప్టెన్, కోచ్ బాధ్యత' అని గిల్ చెప్పాడు. ఇతర వేదికలపై ఎటువంటి ఆంక్షలు విధించలేదని తెలిపాడు. కాగా, ఇంగ్లండ్ తాత్కాలిక కెప్టెన్ ఓలీ పోప్, రూట్ బుధవారం పిచ్‌పై నిలుచొని షాడో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం కనిపించింది. దీంతో టీమిండియా పట్ల వివక్ష ప్రదర్శిసున్నారని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు. మాజీ ఆటగాళ్లు పార్థివ్ పటేల్, ఇర్ఫాన్ పఠాన్ కూడా గంభీర్‌ను సమర్థించారు.



# పాకిస్థాన్‌తో సెమీస్ ఆడం

పాకిస్థాన్‌తో గురువారం జరగాల్సిన టీ20 లెజెండ్స్ వరల్డ్ చాంపియన్‌షిప సెమీఫైనల్ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు భారత జట్టు ప్రకటించింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీసలు ఆడకూడదన్న నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు పాక్‌తో మ్యాచ్ నుంచి వైదొలగుతున్నట్టు భారత లెజెండ్స్ తెలిపారు. ఈ టోర్నీ లీగ్ దశలో పాకిస్థాన్‌తో మ్యాచ్‌నూ భారత్ బహిష్కరించింది. శిఖర్ ధవన్, యువరాజ్ సింగ్ (కెప్టెన్), ఇర్ఫాన్ పఠాన్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా వంటి మాజీ స్టార్లు భారత జట్టులో ఉన్నారు. భారత జట్టు వైదొలగాలన్న నిర్ణయంతో పాక్ ఆడకుండానే టోర్నీ ఫైనల్‌కు చేరుకుంది. ఇక ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా జట్ల మధ్య గురువారం జరిగే సెమీఫైనల్ విజేతతో పాక్ ఫైనల్లో తలపడుతుంది. భారత్ సహా మొత్తం ఆరు జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి.



# రూ.25కోట్లు ఇవ్వడానికి రెడీగా కేకేఆర్
# ఆ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్

ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా




ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది.అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు.

# ఆరు భారతీయ చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు

వాషింగ్టన్: సుంకాలు, జరిమానాలతో భారత్‌పై విరుకుపడుతున్న డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం.. ఆరు భారతీయ ఆయిల్ కంపెనీలకు షాకిచ్చింది. ఇరాన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారన్న ఆరోపణలతో మన చమురు కంపెనీలపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. చమురుతో నిధులు సమకూర్చుకొని మధ్య ప్రాచ్యంలో సంఘర్షణల కు ఇరాన్ ఆజ్యం పోస్తున్నదని అందులో పేర్కొంది. ఈ నేపథ్యంలో టెహ్రాన్ ఆదాయన వనరులను అడ్డుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.ఈ జాబితాలో కాంచన్ పాలిమర్స్, అల్‌కెమికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రామ్నిక్‌లాల్ ఎస్ గోసాలియా అండ్ కంపెనీ, జూపిటర్ డై కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ ఇండస్ట్రియల్ కెమికల్స్ లిమిటెడ్, పెర్సిస్టెంట్ పెట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఉన్నాయి. వీటితోపాటు టర్కీ, యూఏఈ, చైనా, ఇండోనేషియాలోని పలు సంస్థలపై కూడా అమెరికా ఆంక్షలు




విధించింది. 2024, జనవరి నుంచి 2025 జనవరి మధ్య ఆయా సంస్థలు ఇరాన్ నుంచి మిథనాల్, టోలున్, పాలీథైలిన్ వంటి పదార్థాలను దిగుమతి చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భారత్‌కు చెందిన చమురు కంపెనీలు పదుల మిలియన్ల అమెరికన్ డాలర్ల విలువ చేసే దిగుమతి చేసుకున్నాయని యూఎస్ విదేశాంగ శాఖ వెల్లడించింది.

# భారత్‌పై 25 శాతం సుంకాలు
# జరిమానాలు కూడా డొనాల్డ్ ట్రంప్

రష్యన్ ఆయుధాలు,చమురు కొంటున్నందునే! అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌గుర్తుంచుకోండి. భారత్ మా(అమెరికా) మిత్ర దేశమే. ఎన్నో ఏండ్లుగా ఆ దేశం (భారత్)తో మాకు సత్సంబంధాలున్నాయి. అయినప్పటికీ అధిక సుంకాల కారణంగా ఆ దేశంతో వ్యాపారం పరిమితంగానే చేయాల్సి వస్తున్నది. ప్రపంచంలోనే దిగుమతులపై అత్యధిక సుంకాలను వేస్తున్న దేశాల్లో భారత్ కూడా ఒకటిగా ఉన్నది. ఈ కఠినమైన, అభ్యంతరకర విధానాలు.. ద్రవ్యేతర వాణిజ్య అడ్డంకులకూ దారితీస్తున్నాయి.- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడువాషింగ్టన్, జూలై 30: ప్రతీకార సుంకాలకు పెట్టిన గడువు ముగియడానికి రెండు రోజుల ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. బుధవారం భారత్‌పై 25 శాతం టారిఫ్‌లను విధించారు. దీనిపై జరిమానాలు కూడా ఉంటాయని తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ప్రకటించారు. తమ దేశంలోకి వచ్చే అన్ని భారతీయ వస్తూత్పత్తుల ఎగుమతులపై ఆగస్టు 1 నుంచి ఇవి వర్తిస్తాయని అందులో స్పష్టం చేశారు. కానీ ప్రస్తుతం పడుతున్న 10 శాతం కనీస సుంకాలకు ఇవి అదనమా? కాదా? అన్నది చెప్పలేదు. జరిమానాలు ఎంత? అన్నదీ ప్రకటించలేదు.అయితే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా తేలకపోవడం, అమెరికా ప్రతినిధుల బృందం ట్రేడ్ డీల్‌పై 6వ విడుత చర్చల కోసం ఆగస్టు 25 నుంచి భారత్‌లో పర్యటించనుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు మంగళవారమే చెప్పిన నేపథ్యంలో అగ్రరాజ్యాధినేత తాజా నిర్ణయం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు. ఇదిలావుంటే ట్రంప్ టారిఫ్‌ల ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నా మని కేంద్రం తెలిపింది. ఇరు దేశాలకు ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కుదురు తుందన్న ఆశాభావాన్ని




వ్యక్తం చేసింది.ఇదీ సంగతి..సైనిక, ఇంధన అవసరాల దృష్ట్యా రష్యా నుంచి భారత్ పెద్ద ఎత్తున ఆయుధాలను, చమురును కొంటున్నది. అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ తీరును ట్రంప్ తప్పుబడుతున్నారు. ఉక్రెయిన్‌పై దాడులను రష్యా ఆపాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాయని, కానీ రష్యాతో వాణిజ్య సంబంధాలను భారత్, చైనాలు అంతకంతకూ పెంచుకుంటూపోతున్నాయని ట్రంప్ ఆక్షేపిస్తున్నారు. దీనివల్ల రష్యాను ఒంటరిని చేద్దామనుకున్న తమ లక్ష్యాలు నెరవేరట్లేదని, ఇదేమీ బాగాలేదంటున్న ట్రంప్.. ఈ క్రమంలోనే భారత్‌పై ఈ అదనపు సుంకాలు, పెనాల్టీలను తీసుకొస్తున్నట్టు చెప్తున్నారు. కాగా, ఇటీవలికాలంలో జపాన్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) లనూ ఇదే రీతిలో అధిక సుంకాలు వేస్తామంటూ దారిలోకి తెచ్చుకున్న ట్రంప్.. అదే పాచికనుచేద్దామనుకున్న తమ భారత్‌పైనా ప్రయోగిస్తుండటం గమనార్హం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముందు రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులు దేశంలోకి వచ్చే మొత్తం క్రూడ్ ఇంపోర్ట్స్‌లో కేవలం 0.2 శాతంగానే ఉన్నాయి. ఇప్పుడు 35-40 శాతంగా ఉంటున్నాయి. చైనా తర్వాత రష్యా నుంచి ఎక్కువగా భారతే క్రూడ్ కొంటున్నది.2021-22 నుంచి 2024-25 మధ్య భారత్‌కు అమెరికానే అతిపెద్ద భాగస్వామి. దేశీయ మొత్తం ఎగుమతుల్లో దాదాపు 18 శాతం అమెరికాకే చేరేవి. అలాగే దేశీయ దిగుమతుల్లో అమెరికా వాటా 6.22 శాతం. ద్వైపాక్షిక వాణిజ్య 10.73 శాతంగా ఉన్నది.అమెరికాతో వాణిజ్యంలో భారత్‌దే పైచేయి. 2022-23లో 27.7 బిలియన్ డాలర్లు, 2023-24లో 35.32 బిలియన్ డాలర్లు, 2024-25లో 41 బిలియన్ డాలర్ల మేర ఎక్కువగా సాగింది.2024-25లో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అమెరికాకు భారత వస్తూత్పత్తులు 86.5 బిలియన్ డాలర్ల మేర ఎగుమతయ్యాయి. భారత్‌కు అమెరికా వస్తూత్పత్తుల45.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

# ఆగస్టు 1 నుంచి లావాదేవీలపై పేమెంట్
# అగ్రిగేటర్లకు బ్యాంక్ కొత్త ఛార్జీలు

ప్రస్తుత డిజిటల్ చెల్లింపుల యుగంలో అనేక మంది కూడా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌వినియోగిస్తున్నారు. దీని సౌలభ్యం, వేగం, ఉచిత సేవల కారణంగా భారతీయుల దైనందిన జీవితంలో భాగమైపోయాయి. అయితే, ఈ వ్యవస్థను నిర్వహించే ఖర్చులు ఎవరు భరించాలనే ప్రశ్న ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఆగస్టు 1, 2025 నుంచి, బ్యాంక్ లావాదేవీలపై పేమెంట్ అగ్రిగేటర్లకు ఛార్జీలు విధించేందుకు సిద్ధమైంది. ఈ కొత్త నిర్ణయం డిజిటల్ చెల్లింపుల పరిశ్రమలో కీలక మార్పులను బ్యాంక్ తన ఎస్క్రో ఖాతా కలిగిన పేమెంట్ అగ్రిగేటర్లపై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల ఛార్జీ విధిస్తుంది. ఇది ఒక్కో లావాదేవీకి గరిష్టంగా రూ. 6 వరకు ఉంటుంది. అయితే, బ్యాంక్‌లో ఎస్క్రో ఖాతా లేని అగ్రిగేటర్లకు ఈ ఛార్జీ రెట్టింపు, అంటే 4 బేసిస్ పాయింట్లతో గరిష్టంగా రూ. 10 వరకు ఉంటుంది. బ్యాంక్ ఖాతా కలిగిన వ్యాపారులకు ఈ ఛార్జీలు వర్తించవు. ఇవి ప్రత్యేకంగా పేమెంట్ అగ్రిగేటర్లకు, అంటే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వ్యాపారుల కోసం డిజిటల్ చెల్లింపులను సులభతరం చేసే సంస్థలకు మాత్రమే విధించబడతాయి.ఈ ఛార్జీలు ఎందుకు? లావాదేవీలను నిర్వహించడానికి బ్యాంకులు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు అనేక ఖర్చులను భరిస్తున్నాయి. వ్యవస్థ ద్వారా లావాదేవీలను రూట్ చేయడానికి అవసరమైన సాంకేతిక టక్నాలజీ, సర్వర్లు, సాఫ్ట్‌వేర్ నిర్వహణకు ఖర్చు అవుతుంది. ఇప్పటివరకు, ఈ ఖర్చులను ప్రభుత్వం సబ్సిడీల రూపంలో భరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ఒక చర్చలో, వ్యవస్థ ఆర్థిక స్థిరత్వం కోసం ఈ ఖర్చులను ఎవరైనా భరించాల్సి





ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఈ కొత్త ఛార్జీలను ప్రవేశపెట్టింది. ఎవరిపై ప్రభావం పడుతుంది?ఈ ఛార్జీలు ప్రధానంగా పేమెంట్ అగ్రిగేటర్లను ప్రభావితం చేస్తాయి. అగ్రిగేటర్లు ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, ఈ-కామర్స్ సైట్‌లు లేదా ఆఫ్‌లైన్ వ్యాపారుల కోసం డిజిటల్ చెల్లింపులను సులభతరం చేసే సంస్థలు. బేసిస్ పాయింట్లతో గరిష్టంగా రూ. 10 వరకు ఉంటుంది. బ్యాంక్ ఖాతా కలిగిన వ్యాపారులకు ఈ ఛార్జీలు వర్తించవు. ఇవి ప్రత్యేకంగా పేమెంట్ అగ్రిగేటర్లకు, అంటే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వ్యాపారుల కోసం డిజిటల్ చెల్లింపులను సులభతరం చేసే సంస్థలకు మాత్రమే విధించబడతాయి.ఈ ఛార్జీలు ఎందుకు? వ్యాపారులకు ఈ ఛార్జీలు లావాదేవీలను నిర్వహించడానికి బ్యాంకులు బ్యాంక్‌తో బ్యాంకింగ్ సంబంధం లేని అగ్రిగేటర్లు ఈ ఛార్జీల భారాన్ని ఎక్కువగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే, సామాన్య వినియోగదారులపై ఈ ఛార్జీలు నేరుగా ప్రభావం చూపవు. ఎందుకంటే ఈ ఛార్జీలు వ్యాపారులు లేదా అగ్రిగేటర్లకు మాత్రమే వర్తిస్తాయి. భవిష్యత్తులో ఎలా ఉంటుంది.. లావాదేవీల సంఖ్య, వాల్యూమ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ పెరుగుదల వెనుక బ్యాంకు లు,, ఇతర సర్వీస్ ప్రొవైడర్లు నిర్వహించే సాంకేతిక సౌకర్యాలపై ఒత్తిడి ఉంటుంది. ప్రభుత్వం నిర్దేశించిన జీరో మర్చంట్ డిస్కౌంట్ రేట్విధానం కారణంగా,లావాదేవీల నుంచి ఎలాంటి ఆదాయం లేకపోవడం పరిశ్రమకు ఆర్థికంగా సవాలుగా మారింది. బ్యాంక్ ఈ ఛార్జీలను ప్రవేశపెట్టడం ద్వారా ఈ ఖర్చులను కొంతవరకు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తోంది

## హైదరాబాద్‌లో మరో కొత్త మల్టీప్లెక్స్ నాచారంలో యూకే సినీప్లెక్స్‌ని ప్రారంభించిన దిల్ రాజు, సునీల్ నారంగ్



**హైదరాబాద్:** సినీ ప్రియులకు గుడ్ న్యూస్. మూవీ లవర్స్‌ని అలరించడానికి మరో కొత్త మల్టీప్లెక్స్ అందుబాటులోకి వచ్చింది. అత్యంత విలాసవంతమైన, అధునాతన సౌకర్యాలతో కూడిన యూకే సినీప్లెక్స్ నాచారంలో బుధ వారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్‌లతో పాటు శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ 4-స్క్రీన్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, యూకే సినీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉందని ప్రశంసించారు. "సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు" అని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో శ్రీమతి పృతికా ఉదయ్, శ్రీ రుషిల్ ఉదయ్‌లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారుయూకే సినీప్లెక్స్ కేవలం ఒక సినిమా థియేటర్ మాత్రమే కాదని, ఇది ఒక పూర్తిస్థాయి వినోద అనుభూతి అని నిర్వాహకులు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇక నాచారంలో కొత్తగా ప్రారంభమైన సినీప్లెక్స్ నగరవాసులకు సరికొత్త సినిమా అనుభూతిని అందించబోతుంది. ఈ మల్టీప్లెక్స్ ప్రేక్షకులకు అత్యంత సౌకర్యాన్ని అందించే మృదువైన సీటింగ్, విలాసవంతమైన వీక్షణ కోసం ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలను ఏర్పాటు చేసింది. సినిమాలోని ప్రతి ధ్వనినీ స్పష్టంగా వినిపిస్తూ, ప్రేక్షకులను సినిమా ప్రపంచంలో లీనం చేసే అట్మాస్ సౌండ్ వ్యవస్థను కలిగి ఉంది. దృశ్యాలను స్పష్టంగా, మెరుగైన నాణ్యతతో చూడటానికి లేజర్ ప్రొజెక్షన్, అద్భుతమైన దృశ్య అనుభవం కోసం సిల్వర్ స్క్రీన్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు, ప్రేక్షకుల కోసం లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్‌విచ్‌లు, డెజర్ట్‌లు వంటి రుచికరమైన ఆహారం, పానీయాలు కూడా ఒకే చోట లభించడం యూకే సినీప్లెక్స్ ప్రత్యేకత. నాచారంలో యూకే సినీప్లెక్స్ ప్రారంభం హైదరాబాద్ నగర వినోద రంగానికి ఒక సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

## హిస్టరీ క్రియేట్ చేసిన మగధీరకి 16 ఏళ్లు ఊహించని రికార్డులతో రామ్ చరణ్ సెన్సేషన్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినీ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం "మగధీర", జూలై 31, 2009న ప్రేక్షకుల ముందుకు వచ్చి టాలీవుడ్ బాక్సాఫీస్ చరిత్రను తిరగ రాసింది. దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి టేకింగ్, కథనం, విజువల్స్‌తో తెలుగు సినిమా స్థాయిని మరో లెవెల్‌కి తీసుకెళ్లాడు. 'చిరుత'తో మంచి ఆరంభం అందుకున్న రామ్ చరణ్, రెండో సినిమాతోనే ఇండస్ట్రీ హిట్ కొడతాడని ఎవరూ ఊహించలేకపోయారు. ఈ చిత్రానికి అల్లు అరవింద్ అప్పట్లో భారీగా, రూ. 40 కోట్లకుపైగా బడ్జెట్ ఖర్చు చేశారు. అప్పటి ట్రేడ్ వర్గాల్లో ఇది రిస్క్ అని భావించినా, ఆ నమ్మకాన్ని మగధీర అద్భుత విజయంగా నిలబెట్టింది. మొదట్లో సందేహించిన వారందరికీ షాక్ ఇచ్చేలా, మొదటి వారంలో నుంచే హవా కొనసాగింది. 1000 థియేటర్స్‌లో విడుదలైన మగధీర.. 77.60 కోట్లకు పైగా షేర్ వసూలు చేసి అందరిని ఆశ్చర్యపరిచింది. అత్తారింటికి దారేది వచ్చే వరకు కూడా ఇండస్ట్రీ హిట్ ఇదే. థియేట్రికల్ బిజినెస్ చేసిన మొత్తము రూ. 40.42 కోట్లు కాగా, ఫైనల్ గా బయ్యర్లకు రూ. 37.54 కోట్ల లాభం రావడం అప్పటికి సినీ పరిశ్రమలో అరుదైన విజయంగా చరిత్రలో నిలిచింది. పోకిరి తర్వాత ఒక తెలుగు సినిమాకు భారీ స్థాయిలో షేర్ వసూలు చేయడం ఇదే. 16 ఏళ్ల తర్వాత కూడా ఈ చిత్రం సృష్టించిన ప్రభావం, రికార్డులు సినిమా ప్రియుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. మగధీర విజయంతో రామ్ చరణ్ హీరోగా నిలదొక్కుకోగా, రాజమౌళి సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఓ ఇంటర్వ్యూలో రాజమౌళి మగధీరకి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా కెరీర్ లో ఎక్కువ కష్టంగా అనిపించిన చిత్రం మగధీర. ఎందుకంటే అప్పటికి ఆ బడ్జెట్ చాలా ఎక్కువ. అదే విధంగా ఆ సినిమా చేసేటప్పుడు అంతే ఎంజాయ్ కూడా చేశాను అని చెప్పుకొచ్చారు. గ్రాఫిక్స్ విషయంలో నాకు అవగాహన కలిగింది ఆ చిత్రంతోనే అని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ సినిమాలో, చరణ్ సరసన నాయికగా కాజల్ అగర్వాల్ అలరించింది. ఈ కథ అటు రాజుల కాలంలో .. ఇటు ప్రస్తుత కాలంలోను నడుస్తుంది. పైగా పునర్జన్మలతో ముడిపడి ఉంటుంది. తన కెరియర్లో తొలి అడుగులు వేస్తున్న చరణ్ ను ఈ సినిమా నిలబెట్టింది అని చెప్పాలి. కథాకథనాలతో పాటు, ఈ సినిమా కోసం కీరవాణి స్వరపరిచిన పాటలు కూడా సక్సెస్ కావడంతో మూవీ సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ చిత్రం విడుదలై నేటితో 16 ఏళ్లు కావడంతో మూవీకి సంబంధించిన జ్ఞాపకాలని నెమరవేసుకుంటున్నారు.

## కింగ్ డమ్ మూవీ రివ్యూ




రౌడీ హీరోగా అభిమానులు పిలుచుకునే విజయ్ దేవరకొండ గత కొంతకాలంగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఫ్యామిలీ ఆడియెన్స్ ను మెప్పించగలనని భావించిన 'ఫ్యామిలీ స్టార్' డిజప్పాయింట్ చేసిన తర్వాత గౌతమ్ తిన్ననూరి ట్రాక్ రికార్డ్ తో 'కింగ్ డమ్'కు పచ్చజెండా ఊపాడు. సూర్యదేవర నాగవంశీ భారీ స్థాయిలో తెరకెక్కించిన 'కింగ్ డమ్' విజయ్ దేవరకొండను పట్టాభిషిక్తుడిని చేసిందా... మీరే తెలుసుకోండి. కథేంటంటే. ఇది 1920 నాటి మాట. బ్రిటీషర్స్ భారతదేశాన్ని పరిపా లిస్తున్న కాలం. శ్రీకాకుళం తీర ప్రాంతంలో బంగారు గనులపై కన్నేసిన తెల్లదొరలు అక్కడి ఓ జాతిని అంతం చేసి బంగారు గనులను కొల్లగొట్టాలని చూస్తారు. అక్కడి ఓ యోధుడు తన జాతికి అండగా నిలిచి, కొందరు ఓ ఓడలో సముద్రంపైకి పంపి ప్రాణ త్యాగం చేస్తాడు. అలా బయలుదేరిన ఆ గూడెం జనం శ్రీలంక తీర ప్రాంతమైన జాఫ్నా చేరతారు. అక్కడ నుండి ఎప్పటికైనా తమ స్వదేశానికి రావాలని ఉవ్విళ్ళూరుతుంటారు .ఇది జరిగిన ఏడు దశాబ్దాలకు... కానిస్టేబుల్ అయిన సూరి (విజయ్ దేవరకొండ)... పన్నెండేళ్ళ క్రితం ఇల్లు వదిలి వెళ్ళిపోయిన తన అన్న శివ (సత్యదేవ్) ఎక్కడ ఉన్నాడో తెలుసుకోవాలని తాపత్రయ పడుతుంటాడు. అతను శ్రీలంకలోని జాఫ్నాలో శ్రీకాకుళం నుండి వెళ్ళిన తెగకు నాయకుడిగా ఉన్నాడని, అతన్ని కలుసుకుని, భారతదేశానికి తెచ్చుకోమని 'రా' అధికారి చెబుతాడు. అయితే ఇది అండర్ కవర్ ఆపరేషన్ గా జరగాలని సూచిస్తాడు. భారతదేశ గూఢచార అధికారి సూరిని ఈ కార్యం కోసం ఎంచుకోవడానికి కారణం ఏమిటీ? శివను ఆ గూడెం నుండి తప్పించాలని అధికారులు ఎందుకు అనుకున్నారు? ఇంటి నుండి పారిపోయి శ్రీలంక చేరిన శివ... అక్కడి వారికి ఎలా నాయకుడు కాగలిగాడు? అసలు ఈ మొత్తం వ్యవహారంలో అక్రమ ఆయుధాల రవాణా, దాని ద్వారా భారత్ కు జరిగే ముప్పు ఏమిటీ? అనేదే 'కింగ్ డమ్' కథాంశంసినిమా ప్రథమార్ధం చూస్తే అద్భుతంగా అనిపిస్తుంది. శ్రీకాకుళంలోని ఓ చిన్న గూడెం వాసులు బ్రిటీషర్స్ నుండి తప్పించుకోవడం, తమ అస్తిత్వాన్ని నిలుపుకోవడం కోసం అక్కడ స్మగ్లర్లుగా మారడం, వారిని అడ్డం పెట్టుకుని అండర్ వరల్డ్ గ్యాంగ్ అక్రమ ఆయుధాలను సరఫరా చేయడం... ఇవన్నీ ఆసక్తిని కలిగిస్తాయి. ఇక ఇల్లు వదిలి పారిపోయిన అన్నను సూరి కలవడం కోసం చేసే ప్రయత్నం, అందులో ఎదురైన సమస్యలను ఎదుర్కొన్న తీరు చూస్తే గూజ్ బంప్స్ వస్తాయి. ఈ సినిమా ఎక్కడికో వెళ్ళిపోతుందనే భావన ఇంట్రర్వెల్ వరకూ కలుగుతుంది. అయితే... అసలు కథ ఆ తర్వాతే మొదలుతుంది. సినిమాను ఎంతో ఎత్తుకు తీసుకెళ్ళి కూర్చోపెట్టిన దర్శకుడు గౌతమ్ తిన్ననూరి... అక్కడి నుండి సీన్ సీన్‌కూ మూవీ గ్రాఫ్ ను కిందకు దించేశాడు. ఎక్కడ హీరోను ఎలివేట్ చేసే సీన్స్ ఉంటాయో అక్కడంతా మౌనం దాల్చాడు. దాంతో థియేటర్లలోని ప్రేక్షకులలో అసహనం పెరిగిపోతుంది. అసలు కథను ఎలా ముగించబోతున్నాడో అర్థం కాదు. అన్నా-తమ్ముళ్ళ సెంటిమెంట్ ను చివరకు నీరు కార్చేసే వరకూ గౌతమ్ తిన్ననూరి ఊరుకోలేదు. గూడెం వాళ్ళలో అత్యధికులు హత్యకు గురైన నేపథ్యంలో ఆ రాజ్యానికో రాజు వచ్చాడన్నట్టుగా సూరి నెత్తిన ఓ కిరీటాన్ని పెడతారు. అది నిజానికి ప్రేక్షకుల నెత్తిన దర్శకుడు పెట్టిన ముళ్ళ కిరీటం! ద్వితీయార్థాన్ని ఏ ఆలోచనతో ఖండఖండాలుగా చేసేశారరో అర్థమే కాదు. దాంతో ఫీల్ మిస్ అయిపోయింది. ఏ సన్నివేశంతోనూ ప్రేక్షకుడు మమేకం కాలేకపోతాడు. చివరకు ప్రేక్షకుల మనసుల్లో మెదిలే ప్రశ్నలనే ఓ వాయిస్ ఓవర్‌లో వినిపించి... శుభం కార్డు వేశారు. ఆ ప్రశ్నలకు సమాధానం వస్తే గిస్తే 'కింగ్ డమ్' సెకండ్ పార్ట్ లో తెలుసుకోవాలి. ఈ మధ్య కాలంలో మేకర్స్ కు రెండు భాగాల పిచ్చి పట్టుకుందేమో అనిపిస్తోంది! తాము అనుకున్న కథను ఒక పార్ట్ గా చూపించకలేకపోవడం బలహీనత అనే విషయం వాళ్ళకు అర్థం కావడం లేదు. దాంతో అబ్రాప్ట్ గా మూవీని ముగించేస్తున్నారు. 'కింగ్ డమ్' విషయంలోనూ అదే జరిగింది. నటీనటుల విషయానికి వస్తే... విజయ్ దేవరకొండ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టాడు. అన్నకోసం గంగవెర్రులెత్తే తమ్ముడిగా బాగా నటించాడు. అన్నదమ్ములు కలిసే సన్నివేశం రక్తికట్టినా... ఆ తర్వాత సీన్స్ ఏవీ బలంగా లేకపోయాయి. అన్న పాత్రలో సత్యదేవ్ బాగా ఇమిడిపోయాడు. అయితే అతని పాత్రను పూర్తి స్థాయిలో ఇందులో చూపించలేదు. ఇక హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన 'హృదయం లోపల' పాటను కూడా చివరికి తీసేశారు. అంటే ఎంత ప్లానింగ్ లేకుండా స్క్రిప్ట్ ను తయారు చేసుకున్నారో అర్థమౌతోంది. 'ఫైనల్ ప్రాడక్ట్ బాగుండాలి. అందుకోసం ఎంత తీసి, ఏమి తొలగించినా తప్పులేదు' అని దర్శకులు భావిస్తూ ఉండొచ్చు. కానీ బుర్రకు తట్టిన ప్రతిదీ చిత్రీకరించడం వల్ల ఎన్ని కోట్లు నిర్మాతకు ఖర్చు అవుతుందో, దాని వల్ల ఎంత నష్టం వాటిల్లుతుందో దర్శకులు ఆలోచించడం లేదు. మురుగన్ పాత్రలో వెంకిటేష్ వి. పి. చాలా బాగా చేశాడు. ఇతర పాత్రలను రోహిణి, అయ్యప్ప పి శర్మ, మనీష్ చౌదరి, సమాధానం వస్తే గిస్తే 'కింగ్ డమ్' గోపరాజు రమణ, రాజ్ కుమార్ కసిరెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు చేశారు. అనిరుథ్ నేపథ్య సంగీతం సన్నివేశాలను ఎలివేట్ చేసే విధంగా ఉంది. గిరీశ్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, జోమోన్ టి జాన్ సినిమాటోగ్రఫీఈ సినిమా కోసం ప్రాణం పెట్టాడు. బాగుంది. ప్రథమార్థంను అద్భుతంగా ఎడిట్ చేసిన నవీన్ నూలీనే సెకండ్ హాఫ్ ను కూడా ఎడిట్ చేశాడా? అనే సందేహం వస్తుంది. ద్వితీయార్థంలో అసలు ఫ్లో సరిగా లేదు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య కథనో, దర్శకుడినో నమ్మి కోట్ల రూపాయలను విచ్చలవిడిగా ఖర్చు పెట్టారు. కానీ అదంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుందేమో! మేకింగ్ పరంగా సినిమా బాగుంది. అలానే విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ కు నచ్చే ఆస్కారం ఉంది. రెగ్యులర్ ఫిల్మ్ గోయర్ ను ఈ సినిమా ఆకటుకోవడం కష్టమే!ట్యాగ్ లైన్: ముళ్ళ కిరీటం!

రేటింగ్: 2.5/5

## నేను బోల్డ్‌గా ఉండడం పట్ల మహిళలే విమర్శిస్తున్నారు నా భర్త, పిల్లలు ఏనాడు నన్ను జడ్జ్ చేయరు



నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ సినిమాలు, షోస్‌తోనే కాకుండా వివాదాలతోను వార్తలలో నిలుస్తూ ఉంటుందనే విషయం తెలిసిందే. బుల్లితెరపై యాంకర్‌గా, వెండితెరపై నటిగా ఆమెకు విశేషమైన గుర్తింపు ఉంది. అంతేకాదు, గ్లామర్ పరంగా కూడా అనసూయకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియా వేదికగా ఆమెపై జరిగే చర్చలు రోజూ ఏదో ఒకదాంట్లో హాట్ టాపిక్ అవుతుంటాయి. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన రంగస్థలం చిత్రంలో అనసూయ చేసిన "రంగమ్మత్త" పాత్ర ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఈ పాత్ర కోసం తొలుత సీనియర్ నటి రాశికి అవకాశం ఇచ్చినప్పటికీ, ఆమె తిరస్కరించడంతో అనసూయకి ఆ ఛాన్స్ దక్కింది. ఈ పాత్ర ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. అయితే అనసూయపై సోషల్ మీడియాలో, యూట్యూబ్ చానళ్లలో విమర్శలు వెల్లువెత్తుంటాయి. ముఖ్యంగా ఆమె డ్రెస్సింగ్ స్టైల్ గురించి విమర్శలు ఎక్కువయ్యాయి. దీని గురించి మాట్లాడిన అనేసూయ.. "కొంతమంది మహిళలే నన్ను టార్గెట్ చేస్తున్నారు. వాళ్లతో నాకు ఎలాంటి వ్యక్తిగత పరిచయం లేదు, అయినా నా వ్యక్తిత్వంపై విమర్శలు చేస్తున్నారు" అని తెలిపారు. నేను తల్లి, భార్య, అయినా నా స్టైల్‌కి తగినట్టు బట్టలు ధరిస్తాను. అందం, స్టైల్, కాన్ఫిడెన్స్ ఇవన్నీ నా వ్యక్తిత్వం లో భాగమే. తల్లిగా ఉండడం అంటే జీవితం లో మిగతావన్నీ వదిలేయాలన్న భావనను నేను ఒప్పుకోను అని ధైర్యంగా స్పందించారు. నా భర్త, నా పిల్లలు నన్ను పూర్తిగా అర్థం చేసుకుంటారు. నన్ను ప్రేమిస్తారు, సపోర్ట్ చేస్తారు. వారు ఎప్పుడూ నన్ను జడ్జ్ చేయలేదు. నేను ఎవరికీ నా విధానం మీద బలవంతం చేయను. నా లైఫ్ ఎలా కావాలో అలా బ్రతకడానికే నాకు హక్కు ఉంది. అదే హక్కు మిగిలిన అందరికీ కూడా ఉంది అని అనసూయ స్పష్టం చేశారు. సమాజం నుంచి వచ్చే విమర్శల మధ్య వ్యక్తిగత ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టం. కాని అనసూయ మాత్రం అనేక ఛాలెంజెస్ స్వీకరిస్తూ ముందుకు సాగుతుంది.

## తనపై వచ్చిన ఆరోపణలని ఖండించిన విజయ్ సేతుపతి.



కోలీవుడ్ టాప్ హీరోలలో ఒకరైన విజయ్ సేతుపతి, తన నటనతో ప్యాన్ ఇండియా స్థాయిలో అభిమానులను సంపాదించుకున్నాడు. విభిన్న పాత్రల్లో నటిస్తూ, 'డౌన్ టు ఎర్త్' వ్యక్తిగా పేరొందిన ఆయనపై ఇటీవల ఒక బ్రిటిష్ సైకియాట్రీ డాక్టర్ చేసిన ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. డాక్టర్ రమ్య మోహన్ అనే మహిళ తన సోషల్ మీడియా ఖాతాలో విజయ్ సేతుపతిపై "విమనైజర్", "డ్రగ్ మాని ప్యులేటర్ష అని బాంబు పేల్చారు. "కోలీవుడ్‌లో డ్రగ్స్, కాస్టింగ్ కౌచ్ లేవు అనడం జోక్. ఓ అమ్మాయి మీడియా వృత్తిలో పని చేస్తూ ఇండస్ట్రీలోకి వెళ్ళింది. ఇప్పుడు ఆమె రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతోంది. ఆమె బాధ చాలా తీవ్రమైనది అంటూ రమ్య తెలిపారు. విజయ్ సేతుపతి పేరు ప్రస్తావిస్తూ.."అతను 'కారవాన్ ఫేవర్' కోసం రూ. 2 లక్షలు, లాంగ్ డ్రైవ్స్ కోసం రూ. 50 వేలు ఆఫర్ చేస్తూ పలువురితో మాట్లాడుతున్నాడని తెలిసింది. తాను బహిరంగంగా 'సాధువులా' ప్రవర్తిస్తున్నా, వెనుక ఎలా ఉంటాడో చాలామందికి తెలియదు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే కొద్ది సేపటికే ఆమె ఆ పోస్ట్ డిలీట్ చేసింది. అప్పటికే అది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే ఆరోపణలు చేసి కొద్దిసేపటికి ట్వీట్లను డిలీట్ చేయడంతో చాలామంది ఫైర్ అవుతున్నారు. దానికి వివరణ ఇచ్చిన తాను కోపంలో అలా చేశాను, వైరల్ అవుతుందని అనుకోలేదు, స్నేహితురాలి గోప్యత కోసం డిలీట్ చేశానని రమ్య మోహన్ తెలిపింది. ఇప్పుడు ఈ ఇష్యూ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారడంతో విజయ్ సేతుపతి స్పందించారు. ఆ ఆరోపణలు ఏ మాత్రం నిజం కావు. ఇప్పటికే ఆమెపై సైబర్ క్రైమ్‌లో తన టీమ్ ఫిర్యాదు చేసిందని అన్నాడు. ఈ ఆరోపణలు విన్న తర్వాత ఇండస్ట్రీలోనే కాకుండా నన్ను ఇన్నాళ్లు చూసిన వారు కూడా నవ్వుతారు. ఇలాంటి వ్యాఖ్యలు నన్ను ఏ మాత్రం బాధించవు. కాని నా కుటుంబం, సన్నిహితులు ఓ మహిళ చేసిన ఆరోపణల వలన కలత చెందారు. ఇక్కడ అలాంటివి సహజం, వాటిని వదిలేయమని నా కుటుంబాన్ని కోరాను. సోషల్ మీడియాలో పాపులారిటీ కోసమే ఇలా చేస్తుందని నాకు అర్థమైంది. కొన్ని నిమిషాల పాటు ఫేమస్ అవుతుంది, దానిని ఆస్వాదించనివ్వండి అని విజయ్ సేతుపతి అన్నారు. ఏడు సంవత్సరాలుగా తాను ఇలాంటి తప్పుడు ప్రచారాలని ఎన్నో ఫేస్ చేశారు. అవి నా మీద ఏ మాత్రం ప్రభావం చూపవు. అలాంటివి జరగవు అని స్ట్రాంగ్‌గా చెప్పారు విజయ

## ఇలాంటి ప్రమోషన్ ఇంత వరకు ఎవరు చేయలేదు




సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం కూలీ. ఇది మాఫియా నేపథ్యంలో తెరకెక్కింది. ఒక రిటైర్డ్ డాన్ (రజనీకాంత్) తప్పనిసరి పరిస్థితుల్లో మళ్ళీ మాఫియాలోకి అడుగు పెట్టాల్సి రాగా, ఆ తర్వాత అతను ఏం చేశాడనేదే చిత్ర కథ. క్రేజీ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్టైనర్ కూలీకి సంబంధించి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. అయితే ఈ చిత్రానికి పోటీగా ఎన్టీఆర్– హృతిక్ రోషన్ నటించిన వార్ 2 చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో వినూత్న ప్రమోషన్స్‌కి శ్రీకారం చుట్టారు కూలీ మేకర్స్. వారు చేపట్టిన ప్రమోషన్ స్టైల్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఇంటర్వ్యూలు, మ్యూజిక్, పోస్టర్లతో ప్రమోషన్లు షురూ చేసిన మేకర్స్, ఇప్పుడు అమెజాన్ డెలివరీ కార్టన్ బాక్సులపై 'కూలీ' పోస్టర్లు ప్రింట్ చేయించడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని మరింత ఆకర్షిస్తున్నారు. డెలివరీ తీసుకున్న వినియోగదారులు, తమ ఆర్డర్ బాక్సులపై రజినీ పోస్టర్ చూసి ఆశ్చర్య పోతున్నారు. నెట్‌లో దీనిపై పలువురు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ప్రమోషన్లు కొత్తగా, క్రియేటివ్‌గా ఉన్నాయి అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com